www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 141 | గురువారం 11, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం






2లో

ఢిల్లీ గుప్పిట నుంచి దక్కించుకోవాలి

కాంగ్రెస్ హామీలను నెరవేర్చడం కష్టమే

కష్టపడితేనే ఎంపి సీట్లను సాధించుకోగలం

పార్టీ నిలవాలంటే మనమంతా గట్టిగా పనిచేయాలి

వరంగల్ సమీక్షలో వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

# ఢిల్లీ చేతుల్లోకి తెలంగాణ

# తెలంగాణలో కొత్త విద్యుత్ పాలసీ

- వివిధ రాష్ట్రాల విద్యుత్తు విధానాలపై అధ్యయనం
- పక్కాగా విద్యుత్ సరఫరాకు ప్రణాళికలు
- నిరంతర విద్యుత్..గృహజ్యోతిపై సిఎం రేవంత్ సమీక్ష

5లో







## రాహుల్ గాంధీకి మణిపూర్ ప్రభుత్వం షాక్

న్యాయ యాత్రకు అనుమతి ఇవ్వలేమని వెల్లడి

2 లో..

# తెలంగాణలో ప్రజల పాలన



## నిరుద్యోగుల కల సాకారం చేస్తాం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2 లో..

ప్రజా పాలనతో పాటు మనం కోరుకున్న ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం మ్లలెమ డుగులో పల్లెదవాఖానా ప్రారంభోత్సవం సందర్భంగా పొంగులేటి మాట్లా డుతూ.. ఇందిరమ్మ రాజ్యంతో పేదలకు మంచి జరుగుతుం దన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం మాటలతోనే కాకుండా పేదలకు ఇచ్చిన గ్యారెంటీలను చేసి చూపిస్తుందన్నారు.

## టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల రాజీనామాలు

### ఆమోదించిన గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

టీఎస్‌పీఎస్సీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల రాజీనామాలకు గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడ్డాక కొన్ని రోజులకు ఛైర్మన్ పదవికి జనార్థాన్ రెడ్డి రాజీనామా చేశారు. అనంతరం ఒక్కొక్కరిగా సభ్యుల రాజీనామా చేస్తూ వచ్చారు. తమ రాజీనామా లేఖలను గవర్నర్‌కు పంపించారు. అప్పటి నుంచి ఈ రాజీనామాలు గవర్నర్ వద్దే పెండింగ్ లో ఉన్నాయి. తాజాగా వాటిని గవర్నర్ ఆమోదించారు. దీంతో టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల నియమాకానికి లైన్ క్లియర్ అయింది. కొత్త సభ్యుల నియమాకం తరువాత జాబ్ నోటిఫికేషన్లపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



2 లో..

## ప్రాజెక్టు కార్యాలయాల్లో తనిఖీలు ముమ్మరం

## పట్టాలు తప్పిన చార్మినార్ ఎక్స్‌ప్రెస్..

### పలువురికి గాయాలు

హైదరాబాద్:, అక్షిత ప్రతినిధి :

నాంపల్లి రైల్వేస్టేషన్‌లో చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చిన రైలు ఆగేందుకు నెమ్మదిగా నాంపల్లి స్టేషన్‌లో ఆగే క్రమంలో డెడ్ ఎండ్ గోడను ఢీకొట్టింది. దాంతో రైలులోని మూడు బోగీలు పట్టాలు తప్పి పక్కకు వెళ్లాయి. ఈ ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదంలో గాయపడిన వారిని రైల్వే అధికారులు చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రులకు తరలించారు. స్టేషన్‌లో దిగడానికి కొన్ని సెకన్ల ముందు రైలు ప్రమాదానికి గురవడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. రైలు స్టేషన్‌లో ఆగే క్రమంలో నెమ్మదిగా ఉంది కాబట్టి సరిపోయిందని, లేదంటే పెను ప్రమాదం జరిగేదని చర్చించుకుంటున్నారు. కాగా ఈ ఘటనపై దక్షిణ మధ్య రైల్వే స్పందించింది. రైలు ఆగుతున్న సమయంలో పట్టాలు దిగినందున పెను ప్రమాదం తప్పిందని పేర్కొంది. అప్పటికే చాలామంది ప్రయాణికులు దిగిపోయారని, కొంత మందికి స్వల్ప గాయాలయ్యాయని తెలిపింది. రైలులోని ఎస్ 2, ఎస్ 3, ఎస్ 6 బోగీలు పాక్షికంగా దెబ్బతిన్నాయని వెల్లడించింది.



## అలాంటి వారిని సహించం

### ఆర్టీసీ ఎండీ సజ్జనార్

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

నిబద్దత, క్రమ శిక్షణతో విధులు నిర్వర్తిస్తోన్న టీఎస్ఆర్టీసీ సిబ్బందిపై విచక్షణరహితంగా దాడులకు దిగడం సమజసం కాదని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అన్నారు. మహాలక్ష్మి పథకం అమలు తర్వాత సిబ్బందిపై పని ఒత్తిడి పెరిగింది. అయినా చాలా ఓపిక, సహనంతో వారంతా విధులు నిర్వర్తి స్తున్నారు. ఇలాంటి ఘట నలు సిబ్బందిలో ఆందో ళన కలిగిస్తున్నా యంటూ ఆయన ట్వీట్ చేశారు.



సంగారెడ్డి జిల్లా ఆందోల్ లోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం మధ్యాహ్నం జరిగిందీ సంఘటన. బైకర్ నిర్లక్ష్యంగా నడపి ప్రమాదానికి కారణమయ్యాడు. అయినా తన తప్పేం లేదన్నట్టు తిరిగి టిఎస్ఆర్టీసీ హైర్ బస్ డ్రైవర్‌పై దాడి చేశారు. దుర్భాషలాడుతూ విచక్షణరహితంగా కొట్టారు. ఇలాంటి దాడులను యాజమాన్యం అసలే సహించదు. ఈ ఘటనపై అందోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆవేశంలో సిబ్బం దిపై దాడి చేసి అనవసరంగా ఇబ్బందులకు గురికావొద్దని టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం విజ్ఞప్తి చేస్తుందని సజ్జనార్ పేర్కొన్నారు.




## రామమందిర ప్రాణ ప్రతిష్టకు సోనియా, ఖర్గే దూరం..



న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :

అయోధ్య రామజన్మభూమిలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట కోసం హిందువులు ఆతృతతో ఎదురు చూస్తున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని ప్రముఖులకు రామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు స్వయంగా ఆహ్వానించారు. హాజరుకా బోమని కాంగ్రెస్ పార్టీ స్పష్టంచేసింది. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం బీజేపీ , ఆర్ఎస్ఎస్ ఈవెంట్ అని హాట్ కామెంట్స్ చేసింది. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనాలని గత నెలలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియా గాంధీ , లోక్ సభలో కాంగ్రెస్ పక్ష నేత అదిర్ రంజన్ చౌదరికి ట్రస్ట్ సభ్యులు స్వయంగా ఆహ్వానించారు. శ్రీరాముడిని లక్షలాది మంది పూజిస్తారని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు చెబుతు న్నారు. మతం అనేది వ్యక్తిగత అంశమని వారు అభిప్రా యపడ్డారు.

# రాహుల్ గాంధీకి మణిపూర్ ప్రభుత్వం షాక్

### న్యాయ యాత్రకు అనుమతి ఇవ్వలేమని వెల్లడి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో జనవరి14 నుంచి ప్రారంభమయ్యే భారత్ జోడో న్యాయ్ యాత్రపై ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఉన్నాయని, యాత్రకు అనుమతి ఇవ్వలేమని మణిపూర్ ప్రభుత్వం స్పష్టం చేసింది. మణిపూర్ సర్కార్ నిర్ణయంపై కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. అయితే షెడ్యూల్ ప్రకారమే రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే యాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇంఫాల్ లోని మరో ప్రాంతం నుంచి యాత్ర ప్రారంభమవుతుందని వెల్లడించారు. భారత్ జోడో యాత్ర విజయవంతం కావడంతో మణిపూర్‌లో ప్రారంభమై ముంబైలో ముగియనున్న 'భారత్ జోడో న్యాయ యాత్ర' చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అయితే ఈ యాత్ర ప్రారంభం కాకముందే కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వాస్తవానికి, యాత్ర ఎక్కడ నుండి ప్రారంభించాలో మణిపూర్ ప్రభుత్వం అనుమతి ఇవ్వడానికి నిరాకరించింది. ఈ యాత్ర జనవరి 14 నుంచి ప్రారంభం కానుంది. కానీ ఇప్పటికీ అనుమతి లేకపోవడంతో ప్రయాణం ప్రమాదంలో పడింది. మణిపూర్ ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పందించారు. ఇది రాజకీయ ప్రయత్నం కాదని, యాత్రను రాజకీయం చేయవద్దని ఆయన అన్నారు. మణిపూర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కె మేఘచంద్ర, పార్టీ నేతల బృందంతో కలిసి బుధవారం ఉదయం ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్‌ను కలిశారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని సాకుగా చూపుతూ భేటీ సందర్భంగా సీఎం అనుమతి నిరాకరించారని అన్నారు. ఇదిలావుంటే మణిపూర్ నుంచి ముంబై వరకు 6,500 కిలోమీటర్ల మేర సాగే ఈ చారిత్రాత్మక యాత్ర యువత, మహిళలు, రైతులు, పేదలకు న్యాయం చేయాలని కోరుతున్నట్లు కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో మణిపూర్‌లోని ఇంఫాల్‌లో ప్రారంభమయ్యే ఈ యాత్ర దేశంలోని 15 రాష్ట్రాల గుండా ముంబయిలో ముగుస్తుంది. ఇప్పుడు ఈ యాత్ర మార్గంలో అరుణాచల్ ప్రదేశ్ కూడా చేర్చారు.

# ప్రాజెక్టు కార్యాలయాల్లో తనిఖీలు ముమ్మరం

**జయశంకర్ భూపాలపల్లి,**

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన కార్యాలయాల్లో రెండవ రోజు విజిలెన్స్ అధికారుల తనిఖీలు కొనసాగుతున్నాయి. మేడిగడ్డ బ్యారేజి, కన్నెపల్లి పంప్ హౌస్ కు సంబంధించిన ఇరిగేషన్ కార్యాలయాల్లో విజిలెన్స్ ఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో 10 బృందాలుగా విడిపోయి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు మంగళవారం అర్ధరాత్రి వరకు నిర్వహించి పలు కీలకమైన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే కన్నెపల్లి పంప్ హౌస్‌ను సీజ్ అధికారులు చేశారు. మాహదేవ పూర్ ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో పోలీస్ సెక్యూరిటీ మధ్య కీలకమైన ÷ల్స్‌నువిజిలెన్స్ అధికారులు భద్రపరిచారు. అర్ధరాత్రి అనంతరం మేడిగడ్డ వద్ద గల ఇరిగేషన్ గెస్ట్ హౌస్‌లో రెస్ట్ తీసుకున్న అధికారులు.. బుధవారం ఉదయం 10 గంటలకు తిరిగి మహాదేవ్‌పూర్ డివిజన్ కార్యాలయానికి వచ్చి తనిఖీలను ముమ్మరం చేశారు.

# తెలంగాణలో ప్రజల పాలన

### నిరుద్యోగుల కల సాకారం చేస్తాం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం,**

ప్రజా పాలనతో పాటు మనం కోరుకున్న ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం మ్లలెమడుగులో పల్లె దవాఖానా ప్రారంభోత్సవం సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంతో పేదలకు మంచి జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం మాటలతోనే కాకుండా పేదలకు ఇచ్చిన గ్యారెంటీలను చేసి చూపిస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల సమస్యలు తెలుసుకునేందుకు ప్రభుత్వ అధికారులే ప్రజల వద్దకు వస్తారని పొంగులేటి తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తులతో పేదల న్యాయమైన కోరికలను ఈ ప్రభుత్వం తీర్చుతుందన్నారు. గత ప్రభుత్వం అప్పులు చేసి పోయిందని మాటలు చెప్పి తప్పించుకునే ప్రభుత్వం కాదన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని.. ఎన్ని అవాంతరాలు ఎదురైనా పేదలకు ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నెరవేర్చుతామని పొంగులేటి తెలిపారు. బిఆర్ఎస్ రూ.6 లక్షల కోట్ల అప్పు చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. టిఎస పిఎస్సి ప్రక్షాళనకు తొలి అడుగు పడిందని, గతంలో నిరుద్యోగులు వివక్షకు గురయ్యారని, నిరుద్యోగులందరూ కలిసి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని ప్రశంసించారు. ఈ ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజాపాలన దరఖాస్తుల్లో లబ్దిదారులకు న్యాయం

### ఆరుగ గ్యారెంటీలను

### అమలుచేసి తీరుతాం: తుమ్మల

**ఖమ్మం,**

గత ముఖ్యమంత్రి మాటలకే పరిమితమై ప్రజాసంక్షేమ కార్యక్రమాలు తుంగలో తొక్కారని మాజీ సిఎం కెసిఆర్‌పై మంత్రి తుమ్మల విమర్శించారు. ఈనాటి ముఖ్యమంత్రి ప్రజల వద్దకు పంపించి ప్రజల ముందే ఆ కార్యక్రమాలు చేసుకోమని చెప్పారన్నారు. ఆరు గ్యారెంటీలు పేద ప్రజలు కోరుకునే కనీస అవసరాలని చెప్పుకొచ్చారు.ఎంత డబ్బు, అహంకారం, అధికారం ఉన్నా ప్రజల ముందు దిగదుడుపే అని తెలంగాణ ప్రజలు నిరూపించారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అందరం ఏది కాదనుకున్నామో, వద్దనుకున్నామో దానికి అనుగుణంగా పనిచేయాలన్నారు.



ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులలో ఎవరైతే నిజంగా అర్హులో వారిని గుర్తించాల్సిన బాధ్యత ఉందన్నారు. అధికారులు కూడా నిజమైన అర్హులకు ఇస్తే అది ఇందిరమ్మ రాజ్యం అవుతుందన్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ పంటకాలానికి ఖమ్మం జిల్లాలోకి గోదావరి జలాలు ప్రవేశిస్తాయని స్పష్టం చేశారు. తప్పకుండా మా పదవీ కాలంలోనే ఆ నీళ్లు మీకు రావాలని మేము ప్రయత్నం చేస్తున్నాం అని చెప్పారు. జాతీయ రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమం అన్నింటినీ పూర్తి చేసే బాధ్యత తాము తీసుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# ఢిల్లీ చేతుల్లోకి తెలంగాణ

### ఢిల్లీ గుప్పిట నుంచి దక్కించుకోవాలి

### కాంగ్రెస్ హామీలను నెరవేర్చడం కష్టమే

### కష్టపడితేనే ఎంపి సీట్లను సాధించుకోగలం

### పార్టీ నిలవాలంటే మనమంతా గట్టిగా పనిచేయాలి

### వరంగల్ సమీక్షలో వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**





ఢిల్లీ చేతుల్లోకి వెళ్లిన తెలంగాణను మళ్లీ మన గుప్పిట్లోకి తెచ్చుకోవాల్సి ఉందని, అందుకు పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడమే మార్గమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందుకు మనమంతా కలసికట్టుగా కృషి చేయాల్సి ఉందన్నారు. కొన్ని తప్పిదాల వల్ల అసెంబ్లీ ఎన్నికల్లో మనం ఓటమి పాలయ్యాం. ఇప్పుడు ఢిల్లీ చేతుల్లోకి తెలంగాణ వెళ్ళింది. మన తెలంగాణ మన చేతుల్లోకి తెచ్చుకునే సమయం ఆసన్నమైంది. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోండి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలు నమ్మే పరిస్థతిలో లేరు. తెలంగాణ గళం, బలం ఢిల్లీలో వినిపించాలంటే మనం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాల్సిన అవసరం ఉందని కెటిఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ సమీక్ష సమావేశం 8వ రోజు తిరిగి ప్రారంభమైంది. వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీటీసీ లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, కడియం శ్రీహరి,పోచారం శ్రీనివాస రెడ్డి, మధు సుధనాచారి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, పొన్నాల లక్ష్మయ్య, రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. సమావేశానికి లేటుగా మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ వచ్చారు. ఈ క్రమంలోనే వినయ్ భాస్కర్‌కు కేటీఆర్ చురకలు అంటించారు. అసెంబ్లీకీ లేటే, మీటింగ్‌కు లేటేనా అని ప్రశ్నించారు. ఇక ఈ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ..రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశాలు నిర్వహిస్తున్నాము. తల్లడిల్లి ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఏళ్ల పాటు చల్లగా కాపాడుకున్నాం. ఇప్పుడు మళ్లీ మనం పట్టు సాధిస్తేనే మనగలుగుతామని అన్నారు. స్వల్పకాలంలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే లక్షణం కాంగ్రెస్ పార్టీ సొంతమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆ పార్టీ గత చరిత్రను పరిశీలిస్తే అర్థమయ్యేది అదేనని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఓటమికి గల కారణాలను లోతుగా విశ్లేషించారు. లోటుపాట్లు సవరించుకుంటే భవిష్యత్తు అంతా బీఆర్ఎస్‌దేనని చెప్పారు. వాగ్దానాలను నిలుపుకునే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు ఉండదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నెలదాటింది. అధికారంలోకి వచ్చిన తెల్లారినుంచే హామీలను అమలు చేస్తామని ప్రకటించిన ఆ పార్టీ.. ఇప్పుడు ఉద్దేశపూర్వకంగా కాలాయపన చేస్తున్నది. కాంగ్రెస్ నెల రోజుల పాలనా పోకడలే అందుకు సాక్ష్యం. ప్రభుత్వ తీరుతో ప్రజల్లో అప్పుడే అసహనం ప్రారంభమైంది. హామీల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ మీద ఒత్తిడి తెస్తూ రాష్ట్ర ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది. ఆ దిశగా బీఆర్ఎస్ శ్రేణులు కార్యోన్ముఖులు కావాలని పిలుపునిచ్చారు.ప్రతిపక్షంలో ఉంటేనే మరింత పోరాట పటిమ చూపగలమని కేటీఆర్ అన్నారు. ఉద్యమంలో గట్టిగా పోరాడిన చరిత్రను గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధికారంలో ఉండటం కన్నా ప్రతిపక్షంలో ఉండటమే కాంగ్రెస్ పార్టీకి ప్రమాదకరమని చెప్పారు. రెండుమూడు నెలలకోసారి అన్ని స్థాయిల కమిటీల సమావేశాలు క్రమం తప్పకుండా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు రాజకీయ అస్థిత్వంగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను గెలిపించిందని కేటీఆర్ పేర్కొన్నారు. పదేండ్ల అనతికాలం లోనే తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌దేనని చెప్పారు. 'తెలంగాణ గళం బీఆర్ఎస్. తెలంగాణ బలమూ బీఆర్ఎస్సే. బీఆర్ఎస్ వేయబోయే ప్రతి అడుగులో కేసీఆర్ దళంగా ఐకమత్యంగా ముందుకు సాగుదాం. తెలంగాణ సాధించిన ఘనతకు, వెలుగొందుతున్న ప్రభకు ఏమాత్రం భంగం కలిగించకుండా చూసుకోవాల్సిన బాధ్యత బీఆర్ఎస్ శ్రేణులపై ఉన్నది. ఉద్యమ స్ఫూర్తిని, నిన్నటిదాకా సాధించిన ప్రగతిని తిరిగి నిలబెట్టుకుందాం. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందాం' అని పిలుపునిచ్చారు.

# పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ పర్యటన

### తెలంగాణకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానం

### తొలిసారి అధికారికంగా రేవంత్ పర్యటన

**హైదరాబాద్,**

తెలంగాణలో అధికారం చేపట్టాక పాలనలో దూకుడు మొదలు పెట్టిన సిఎం రేవంత్ రెడ్డి పారిశ్రామిక విధానంలోనూ కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహం ఉంటుందని ప్రకటించారు. అలాగే పెట్టుబడులపై దృష్టి సారించారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. పారిశ్రామిక, ఐటీ విధానాలపై కసరత్తు చేస్తున్నారు. పెట్టుబడులను ఆకర్షించే క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి... దావోస్ పర్యటనకు వెళ్తున్నారు. దావోస్‌లో నిర్వహించనున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరుకానున్నారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ కూడా సిఎంవో విడుదల చేసింది. ఈనెల 15 నుంచి 18వ తేదీ వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఆయన పర్యటిస్తారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సుకు ఆయన హాజరుకానున్నారు. దావోస్‌లో నిర్వహించనున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు ప్రముఖ గ్లోబల్ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో రేవంత్ సమావేశం కానున్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం వల్ల కలిగే అవకాశాలు, ప్రయోజనాల గురించి వారికి వివరించ నున్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. దావోస్‌లో ప్రతి ఏడాది ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుంది. వివిధ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో పారిశ్రామికవేత్తలు, మల్టీ నేషనల్ కంపెనీల అధినేతలు, పెట్టుబడిదారులు హాజరవుతుంటారు. భారత్ నుంచి ముఖేష్ అంబానీ, ఆనంద్ మహీంద్ర, కుమార మంగళం బిర్లా, గౌతమ్ అదాని.. వంటి పారిశ్రామికవేత్తలు ఈ సదస్సుకు క్రమం తప్పకుండా హాజరవుతుంటారు. కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఈ సదస్సులో పాల్గొంటుంటారు. తమ రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకుని రావడానికి ప్రయత్నాలు సాగిస్తుంటారు. ఈ ఏడాది తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో దావోస్‌లో జరగనున్న సదస్సుకు రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారు. దావోస్ పర్యటనకు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెళ్లనున్నారు. వాళ్లతోపాటు ముఖ్యమంత్రి కార్యదర్శి



వి.శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, పెట్టుబడుల వ్యవహారాల విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, మీడియా ప్రతినిధి కర్రి శ్రీరామ్, ముఖ్య భద్రతాధికారి తస్ఫీర్ ఇక్బాల్, ఉదయ సింహా, గుమ్మి చక్రవర్తి వెళ్తున్నారు. దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగే చర్చల్లో తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడంపై అంతర్జాతీయ వ్యాపార సంస్థల ప్రతినిధులతో మాట్లాడనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. గత ఏడాది జనవరి మూడో వారంలో చివరి డబ్ల్యూఈఎఫ్ పర్యటన జరగగా... అప్పటి ఐటీ మంత్రి కేటీఆర్ నేతృత్వంలోని బృందం హాజరైంది. ఆ సమయంలో..కేటీఆర్ సుమారు రూ.21వేల కోట్ల పెట్టుబడులను పొందినట్లు సమాచారం. ఈ ఏడాది తెలంగాణలో విదేశీ కంపెనీలు పారిశ్రామిక యూనిట్లను ఏర్పాటు చేసేందుకు రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం చర్చలు జరపనుంది. విదేశీ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, సౌకర్యాలను ఈ బృందం వివిధ కంపెనీల ప్రతినిధులకు వివరించనుంది. ఐటీ, ఫార్మా, బయో, ఏరోస్పేస్, మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీస్ రంగాల్లో అవలంబిస్తున్న విధానాలు, విదేశీ పెట్టుబడులకు ఇస్తున్న ప్రాధాన్యత వంటి అంశాల గురించి వివరించనున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

# కొమ్ము లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



**చేర్యాల,జనవరి 10 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మున్సిపల్ పట్టణానికి చెందిన మాజీ జెడ్పీటీసీ కొమ్ము నర్సింగ రావు వారి తల్లి కొమ్ము లక్ష్మి బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందగా, ఈ విషయం తెలిసినందున చేర్యాల పట్టణానికి జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేరుకొని, కొమ్ము లక్ష్మి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఉన్న వారిలో బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రిపోర్టర్ యాకస్వామి కుటుంబాన్ని పరామర్శించిన కడియం కావ్య

**జనగామ, అక్షత ప్రతినిధి:**

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన రిపోర్టర్ రాసమల్ల యాకాస్వామి కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందడంతో బుధవారం రోజు కడియం ఫౌండేషన్ చైర్మన్ కడియం కావ్య యాకస్వామి చిత్రపటానికి పూలమాలవేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు



# నల్గొండ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిని కలిసిన ఐద్వా బృందం

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లాకు నూతనంగా వచ్చిన కలెక్టర్ ని ఐద్వా నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభావతి మాట్లాడుతూ జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు మద్యం నియంత్రించాలని బెల్టు షాపులు రద్దు చేయాలని కాలేజీలలో ఈవిటీజింగ్ అరికట్టుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టరు సానుకూలంగా స్పందించి తప్పకుండా కృషి చేస్తానని తెలిపారని అన్నారు. కలిసిన వారిలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలిబోయిన వరలక్ష్మి, ఐద్వా ఆఫీస్ బేరర్స్ కొండ అనురాధ, తుమ్మల పద్మ, కారంపుడి ధనలక్ష్మి, భూతం అరుణ కుమారి, పాదురి గోవర్ధన, ఐలమ్మ ట్రస్ట్ కన్వీనర్ మేకల వర్ణ, బోల్లెపెల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో పనిచేసి నేరాలను కట్టడి చేద్దాం-వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝూలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

స్థానిక పోలీసులు, కేంద్రబలగాలు సమన్వయంతో పనిచేస్తే నేరాలను నియంత్రించడం మరింత సులభతరం అవుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి రవాణాతో పాటు వాటి విక్రయాలను నియంత్రించడంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులకు పూర్తి స్థాయి సహయ సహకారాలను అందించడంలో కృషి చేస్తున్న కాజీపేట్, వరంగల్ రైల్వే ప్రోటెక్షన్ ఫోర్స్ చెందిన ఇన్స్పెక్టర్లు యం.సంజీవరావు, టి.ఎస్.ఆర్ క్రిష్ణలకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల



మీదుగా ప్రశంస పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇరు విభాగాల పోలీసులు సమన్వయంతో పనిచేస్తూనే నేరగాళ్ళ సమాచారాన్ని ఇరువురు పంచుకోవాల్సిన అవసరం వుందని. భవిష్యత్తులో మరిన్ని నేరాలను నియంత్రించడంలో కల్సి పనిచేద్దామని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి యం.జితేందర్ రెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ పి.దేవేందర్ పాల్గోన్నారు.

## టిఎస్ పిఎస్ సి ని ప్రక్షాళన చేయాలి



**వరంగల్ , అక్షిత బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీని పారదర్శకంగా నిర్వహించడానికి టిఎస్ పిఎస్ సి నీ ప్రక్షాళన చేసి ఉద్యోగార్థులలో నమ్మకాన్ని కలిగించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు మెయిల్ ద్వారా డ్రాఫ్ట్ నీ పంపిస్తున్నామని తెలియజేసినారు. గత ప్రభుత్వ హయాంలో టీఎస్ పి ఎస్ సి పరీక్షల నిర్వహణలో ఉద్యోగాల భర్తీలో వైఫల్యం చెందటం వలన ఆత్మస్థైర్యం కోల్పోయిన నిరుద్యోగులకు నమ్మకం కలిగించడానికి టిఎస్ పి ఎస్ సి ప్రక్షాళన చేయటానికి నిపుణుల కమిటీని నియమించాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేసినారు. టిఎస్ పి ఎస్ సి పై పని భారం తగ్గించడంతోపాటు వివిధ బోర్డులు సెల్ ల ఏర్పాటు చేయడం ద్వారా సమర్థవంతంగా ఉద్యోగాల భర్తీ చేయవచ్చని అభిప్రాయపడ్డారు టీ ఎస్ పి ఎస్ సిని రాజకీయ పునరావాస కేంద్రంగా కాకుండా నిపుణులతో బోర్డుని ఏర్పాటు చేసి యుపిఎస్ సి తరహాలో పరీక్షల నిర్వహణ సంస్కరణలు తీసుకురావడం ద్వారా మరియు ఖాళీలను తక్షణమే నింపడం ద్వారా టిఎస్ పి ఎస్ సి పై నిరుద్యోగులకు నమ్మకం కలిగించవచ్చని అభిప్రాయపడినారు టీఎస్ పి ఎస్ సి ప్రక్షాళనకి కొన్ని సూచనలతో కూడిన డ్రాఫ్ట్ నీ మెయిల్ ద్వారా ముఖ్యమంత్రి కి పంపించారు.

## రోడ్డు ప్రమాద బాధితునికి ఎమ్మెల్యే వీరేశం పరామర్శ



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన కూనురి సాయికుమార్ గౌడ్ మామ సుర్వీ ఇస్తారి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయపడ్డారు. ఎల్బీనగర్ పవన్ సాయి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద విషయాన్ని తెలుసుకున్న నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం బుధవారం బాధితున్ని ఆసుపత్రిలో పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను హాస్పిటల్ ఎండి ఆల్లేటి శ్రీనివాస్ గౌడ్ నూ అడిగి తెలుసుకొని మెరుగ్గైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి, పూస బాలకృష్ణ,మాదగోని ఆంజనేయులు, కూనురి వెంకట రమణ, గోసికె వెంకటేశ్వర్లు,కడారి అభి, రాపోలు నాగరాజు, మేడి హరి, తదితరులు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాద పెట్టుబడి దారి కార్మిక వ్యతిరేక విధానానికి పోరాటాలు ఉధృతం చేయాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం ఏ ఐ సి టి యు రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం ఓంకార్ భవన్ లో రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ తుడుం అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా కేంద్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ ఎన్.ప్రతాప్ హాజరై మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి ,పెట్టుబడి దారి విధానానికి వ్యతిరేకంగా కార్మిక పోరాటాలను ఉధృతం చేయవలసిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాలలో ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహిస్తు దేశ సంపదను పెట్టుబడిదారులకు దారా దత్తం చేస్తున్నదనీ. కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి యజమానులకు లాభాలు చేకూర్చే విధంగా నాలుగు కోడులు గా విభజించి కార్మికుల హక్కులను హరింప చేస్తున్నదనీ. కార్మిక చట్టాలు ఎక్కడ అమలు కావడం లేదు.ఎనిమిది గంటల పని 12 గంటలు కొనసాగిస్తున్నారు. కనీస వేతనాలు అమలు కావడం లేదు. ఉద్యోగ భద్రత కరువైందన్నారు. పోతున్నది. ఈ




కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఐకెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పెద్దారపు రమేష్ ,ఏఐసిటియు రాష్ట్ర నాయకులు ఎస్ జగదీశ్వర్, జబ్బర్ నాయక్ ,కర్ర దానయ్య, జి.శివాని, భద్రయ్య ,ఉపేందర్, జె.నర్సయ్య ,ఏ మల్లికార్జున్, వి ఆశీర్వాదం, మోహన్ నాయక్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు .

## గుంటి రఘునాథ స్వామి దేవాలయంలో గోదాదేవి అమ్మవారి ఘనంగా పూజా కార్యక్రమాలు





**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఈనెల 14న ధనుర్మాసంలో జరిగే గోదాదేవి అమ్మవారి కళ్యాణం లో భాగంగా ఈరోజు స్థానిక శ్రీ గుంటి రఘునాథ స్వామి దేవాలయంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు అమ్మవారి ఒడి బియ్యం కలిపే కార్యక్రమం మహిళలు ఘనంగా నిర్వహించారు సాంప్రదాయబద్ధంగా అమ్మవారికి పూలు పండ్లు పట్టు వస్త్రాలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈనెల 14న గోదాదేవి కళ్యాణం రంగం గుడిలో జరగనున్నట్లు వారు తెలిపారు భక్తులు పెద్ద పాల్గొని అమ్మవారి కళ్యాణాన్ని తిలకించి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మహిళలు అర్చకులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ఆర్డీవోకు మధినాగుడ ఈర్ల చెరువు కబ్జాలపై జనం కోసం ఫిర్యాధు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి లో కబ్జాలతో రోదిస్తున్న చెరువులు, కుంటలు మదీనగూడ, ఈర్లచెరువును కబ్జానుండి కాపాడాలని వాటిని కాపాడేనాథుడు లేక శేరిలింగంపల్లి చెరువులు రోదిస్తున్నాయి. మదీనగూడ ఈర్లచెరువులోనికబ్జాల ను ఫోటోల తో కూడిన పిర్యాదు చేశారు గతంలో కూల్చివేసిన చోట భారీ ఎత్తున మట్టి నింపి 2 గుడిసెలు వేసి చాలా కాలం నుండి కాపాడి అక్రమణలు కూల్చిన చోట తిరిగి తెలివిగా కబ్జాకు తెరలేపారు. ఈ ఆక్రమణలను తొలగించి శేరిలింగంపల్లి, మదీనగూడ ఈర్లచెరువును పునరుద్ధరించాలని జనం కోసం కోరుతున్నది అని జనం కోసం అద్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు. అలాగే కలెక్టర్, రంగారెడ్డి, జోనల్ కమీషనర్, శేరిలింగంపల్లి, డిప్యూటీ కమీషనర్, చందానగర్, గంగాపావని, ఇరిగేషన్ కు చర్యల నిమిత్తం పిర్యాదు ప్రతిని పంపడం జరిగింది.

## రామన్నపేటలో అయోధ్య అక్షింతల వితరణ



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

అయోధ్య రామ మందిరం ట్రస్ట్ వారి ఆదేశాల మేరకు 500 మంది వేద పండితులచే పూజించిన అక్షింతలని ప్రతి ఒక్క కుటుంబానికి చేరాలని దృఢ సంకల్పంతో గ్రామంలో ప్రతి ఇంటికి వితరణ చేస్తున్నామని స్థానిక ఎంపీటీసీ గొరిగే నరసింహ, పిఎసిఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి అన్నారు రామన్నపేట పట్టణంలోని కురుమ కాలనీ లో బుధవారం హనుమాన్ గుడిలో రామ అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి భజనలు చేస్తూ గడపగడపకు అక్షింతలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ మోటే లక్ష్మణ్,మిరియాల మల్లేష్,సిందం లింగయ్య, ఈతాపుల క్రాంతికుమార్,గొలుసుల ప్రసాద్,మోటి మల్లేష్, బండ లింగస్వామి, మోటే అంజయ్య,చక్రపాణి,భూపతి నరసింహ,జమ్మి నరేష్,గొరిగి బాలకృష్ణ, లవణం వెంకట్, మహేశ్వరి, కొండే మమత,మోటి రేణుక బండ,మంగమ్మ, కడగంచి జంగయ్య,గొరిగి బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రగతిని మెరుగుపరచాలి

### .. జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి



**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

జిల్లా పరిషత్ మాడుగులపల్లి ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ఆకస్మికంగాతనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల ప్రగతి,రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలని ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్య కార్యక్రమాలను తూచా తప్పకుండా పాఠశాలల్లో అమలు చేయాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటమ్మ ఉపాధ్యాయులు శ్రీలత, నాగేశ్వరరావు, వెంకట్రాములు, వినోద, శ్రీనివాసరెడ్డి, షరీఫ్, సైదులు ఆఫీస్ సిబ్బంది భాగ్యమతి, భగవంత రెడ్డి,పద్మ తదితరులు వున్నారు.





## ఆచార్య ఎం.గోనానాయక్ కు సత్కారం.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

హెచ్ సియు తెలుగు శాఖలో అధ్యాపకులుగా పనిచేస్తున్న ఆచార్య ఎం.గోనానాయక్ ను ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం మరియు భాషాభివృద్ధి ప్రాధికారిక సంస్థ వారు 'తెలుగు భాషా సేవ జీవిత సాఫల్య పురస్కారం' అందించారు . ఈ సందర్భంగా తెలుగు శాఖ అధ్యాపకులు ఆచార్య ఎం.గోనానాయక్ తెలుగు శాఖ అధ్యక్షుల కార్యాలయంలో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య పిల్లలమర్రి రాములు, ఆచార్య పవన్ కుమార్, ఆచార్య డి. విజయలక్ష్మి పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం పోరాటం:

**అక్షిత, చిట్యాల:**



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సిపిఎం అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు బుధవారం చిట్యాల పట్టణ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మతోన్మాధ విధానాలతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఈ నెల 26 వ తేదీన జిల్లా, మండల కేంద్రాలలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ల ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట సరోజ, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల కమిటీ సభ్యులు శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహా,కత్తుల లింగస్వామి, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, అక్కెనపల్లి నాగయ్య తదితరులు పాల్గొన్నారు..

## బాదితునికి ఆర్ధిక సహాయం:

**అక్షిత, చిట్యాల:**



చిట్యాల మండలంలోని చిన్న కాపర్తి గ్రామానికి చెందిన రుద్రారపు వెంకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ%శీ%డడంతో శ్రీ రామాంజనేయ లారీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆయన ను కలిసి పరామర్శించారు. అనంతరం పది వేల రూపాయలు ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు లోడే సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పాలకూరి రాకేష్, మెట్టు నాగ శంకర్, నందిపాటి మహేష్, వీరమల్ల బాలరాజు, లోడే రవితేజ, పాలకూరి రాము, ఆవుల వేణు, మెట్టు నరేష్ లు పాల్గొన్నారు..

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

**సంపాదకీయం...**

# డాలర్‌నే దేశ కరెన్సీగా మారిస్తే ?



డాలర్‌నే దేశీయ కరెన్సీగా స్వీకరిస్తే మన విదేశీ రుణభారం పెరిగిపోతుంది. లేదా మన దేశ సంపదను విదేశాలకు అమ్ముకోవలసి వస్తుంది. అప్పుడు మన దేశ సంపద తరిగిపోతుంది. ఇలా జరగడానికి కారణం మనం ఆదాయం కన్నా ఎక్కువ ఖర్చు చేయడం కాదు (మన ఆదాయం కన్నా ఖర్చు ఎక్కువ చేస్తే అప్పుడు విదేశీ చెల్లింపుల ఖాతాలో లోటు పెరుగుతుంది). మనకు చెలామణీ కోసం అవసరమైన కరెన్సీ కన్నా తక్కువ పరిమాణంలో కరెన్సీ అందుబాటులో ఉండడం వలన ఇలా జరుగుతుంది.సంక్షోభం ముదురుతున్న కొద్దీ అర్జెంటీనా వంటి దేశాల నుండి జరిగే ఎగుమతులు మరింతగా ముడుచుకు పోతాయి. దేశంలో నిరుద్యోగం మరింత పెరుగుతుంది. వేతనాలు మరింత తగ్గుతాయి. దేశీయ కరెన్సీగా డాలర్లనే స్వీకరిస్తే అప్పుడు ఆర్థిక వ్యవస్థ రెట్టింపు వేగంతో ముడుచుకు పోయి సంక్షోభం మరింత త్రీవతరమౌతుంది. ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించడం ఒక్కటే ప్రస్తుత సమస్యకు పరిష్కారం. అది జరగాలంటే నయా ఉదారవాద ఆర్థిక విధానాల చట్రాన్ని అధిగమించాల్సిందే. ప్రత్యామ్నాయ విధానాలను చేపట్టవలసిందే. అర్జెంటీనా కొత్త దేశాధ్యక్షుడు జేవియర్ మిలై ఒక కొత్త ప్రతిపాదన చేశాడు. తమ దేశ రిజర్వు బ్యాంకును ఏకంగా రద్దు చేసేసి అమెరికన్ డాలర్లనే తమ దేశ కరెన్సీగా ప్రకటించాలన్నదే అతగాడి ప్రతిపాదన. ఒక దేశపు కరెన్సీని డాలర్‌తో మారకం చేసే రేటును స్థిరంగా కొనసాగించడం వేరు. ఏకంగా దేశీయ కరెన్సీనే రద్దు చేసి డాలర్‌నే తమ కరెన్సీగా స్వీకరించడం వేరు. డాలర్‌తో స్థిరమైన మారకపు రేటు కలిగి వుండి, దేశానికి గనక స్వంత కరెన్సీ, స్వంత రిజర్వు బ్యాంక్ ఉంటే అప్పుడు ఆ దేశంలో దేశీయ కరెన్సీకి అదనంగా డిమాండ్ పెరిగినప్పుడల్లా ఆ మేరకు ఆ రిజర్వు బ్యాంక్ ముద్రించుకోవచ్చు. ఈ లోపు దేశీయ కరెన్సీ వాడకం నుండి డాలర్ల వైపు మారిపోకుండా కొన్ని నియంత్రణ చర్యలను కూడా తీసుకోవచ్చు. అలా చేస్తే కరెన్సీ మారకం రేటు స్థిరంగా కొనసాగుతుంది. కాని దేశీయ కరెన్సీని, రిజర్వు బ్యాంకును రద్దు చేసేసి ఏకంగా అమెరికన్ డాలర్లనే దేశీయ కరెన్సీగా వాడడం అంటే అది పూర్తి మార్పు.ఈ తేడా ఏమిటో అర్థం కావడానికి ఒక ఉదాహరణ : ఒకానొక స్థాయిలో దేశ జిడిపి, ధరలు వడ్డీ రేట్లు నిలకడగా ఉన్నప్పుడు దేశంలో మొత్తం కరెన్సీకి డిమాండు 100 యూనిట్లు ఉందనుకుందాం. కాని అందుబాటులో ఉన్న కరెన్సీ 90 యూనిట్లే ఉందనుకుందాం. అప్పుడు రిజర్వు బ్యాంకు ఆ కొరవ 10 యూనిట్ల కరెన్సీని ముద్రించి విడుదల చేయవచ్చు. అలా చేసినందువలన డాలర్‌తో ఉన్న స్థిర మారకపు రేటు మారిపోదు. అదే డాలర్‌నే దేశీయ కరెన్సీగా స్వీకరిస్తే ఏమౌతుంది? అప్పుడు ఒకానొక స్థాయిలో జిడిపి ఉండి, ధరలు, వడ్డీ రేట్లు స్థిరంగా ఉన్నప్పుడు దేశంలో 100 డాలర్ల కరెన్సీకి డిమాండ్ ఉందనుకుందాం. కాని అందుబాటులో 90 డాలర్ల కరెన్సీ మాత్రమే ఉందనుకుందాం. అప్పుడు అదనంగా కావలసిన 10 డాలర్లనూ మన దేశం ముద్రించలేదు కదా (దేశీయ రిజర్వు బ్యాంకు రద్దయిపోయింది కనుక). అది అమెరికన్ ఫెడరల్ రిజర్వు చేయవలసిన పని. అప్పుడు దేశం ముందు ఉన్న పరిష్కారాలు-(అ) ఏదో ఒక విధంగా డాలర్లను సంపాదించడం, (ఆ) విదేశాల నుండి డాలర్లను అప్పు తెచ్చుకోవడం, అవసరమైతే దేశ పబ్లిక్ సంస్థలను అమ్మేయడం. ఈ రెండింటిలో ఏదో ఒకటి చేస్తేనే దేశ జిడిపి ఇప్పుడున్న స్థాయిలో కొనసాగుతుంది. ఈ రెండు పరిష్కారాలూ కూడదు అనుకుంటే అప్పుడు మన దేశ జిడిపిని మన దగ్గర లభిస్తున్న డాలర్ల మేరకు పరిమితం చేసుకోవాలి. రిజర్వు బ్యాంకును ఉపయోగించుకుని అవసరమైన అదనపు కరెన్సీని ముద్రించడం అనే పరిష్కారం ఇప్పుడు లేదు.మరో విధంగా చెప్పాలంటే డాలర్‌నే దేశీయ కరెన్సీగా స్వీకరిస్తే మన విదేశీ రుణభారం పెరిగిపోతుంది. లేదా మన దేశ సంపదను విదేశాలకు అమ్ముకోవలసి వస్తుంది. అప్పుడు మన దేశ సంపద తరిగిపోతుంది. ఇలా జరగడానికి కారణం మనం ఆదాయం కన్నా ఎక్కువ ఖర్చు చేయడం కాదు (మన ఆదాయం కన్నా ఖర్చు ఎక్కువ చేస్తే అప్పుడు విదేశీ చెల్లింపుల ఖాతాలో లోటు పెరుగుతుంది). మనకు చెలామణీ కోసం అవసరమైన కరెన్సీ కన్నా తక్కువ పరిమాణంలో కరెన్సీ అందుబాటులో ఉండడం వలన ఇలా జరుగుతుంది.ఒకవేళ విదేశీ రుణ భారం పెరగకుండా ఉండాలంటే మన దేశ ఆర్థిక వ్యవస్థను కుదించుకోవలసి వుంటుంది. ఇదెందుకు జరుగుతుందో చూద్దాం. ఉదాహరణకు: దేశ ఆర్థిక వ్యవస్థ సమతూకంగా ఉందనుకుందాం (లోటూ లేకుండా, మిగులూ లేకుండా ఉండడం, విదేశీ రుణాలూ లేకుండా, విదేశీ కరెన్సీ నిల్వలూ లేకుండా ఉండడం). అప్పుడు దేశం నుండి సాగే ఎగుమతుల్లో 10 డాలర్ల మేరకు పెరుగుదల వచ్చిందనుకుందాం. దేశం దిగుమతుల విలువ జిడిపిలో 10 శాతంగా ఉందనుకుందాం. అప్పుడు దేశ జిడిపిలో 100 డాలర్లకు మించి పెరుగుదల ఉండడానికి వీలులేదు (100 డాలర్ల మేరకు జిడిపి పెరిగితే దిగుమతులు 10 డాలర్లమేరకు పెంచుకోవచ్చు. ఎగుమతుల వలన 10 డాలర్లు అదనంగా వచ్చాయి కనుక డాలర్‌కు డిమాండ్ స్థిరంగా ఉంటుంది. ఒకవేళ దేశ ఆర్థిక వ్యవస్థలో 100 డాలర్ల కన్నా అదనంగా పెరుగుదల సాధించే అవకాశాలు ఉన్నా జిడిపి పెరుగుదలను 100 డాలర్లకే పరిమితం చేయాలి. ఒకవేళ జిడిపి 200 డాలర్లు పెరిగితే అప్పుడు దిగుమతులు 20 డాలర్లు పెరుగుతాయి. కాని అదనంగా ఎగుమతులద్వారా వచ్చినవి 10 డాలర్లే. అప్పుడు డాలర్లకు కొరత ఏర్పడుతుంది. ఆ కొరత పూడ్చడానికి అప్పు చేయాల్సివస్తుంది). ఐతే దీనికీ ఒక సమస్య ఉంది. 100 డాలర్ల మేరకు దేశ జిడిపిని పెంచుకోవాలంటే ఆ అదనపు పెరుగుదలకు తగినట్లు రిజర్వు కరెన్సీ ఏర్పాటు చేసుకోవాలి. జిడిపిలో రిజర్వు కరెన్సీ 10 శాతం ఉండాలి అనుకుంటే అప్పుడు అదనపు 100 డాలర్ల జిడిపి పెరుగుదలను ఇముడ్చుకోడానికి అదనంగా 10 డాలర్ల రిజర్వు కరెన్సీ కావాలి. ఎగుమతుల ద్వారా సంపాదించిన 10 డాలర్లు పెరిగే దిగుమతులకు చెల్లించడానికి సరిపోతాయి.

# మూడేండ్లలో ఐదు కార్లు

## మార్కెట్లోకి విడుదల చేయనున్న రెనో

**న్యూఢిల్లీ,**

ఫ్రెంచ్‌కు చెందిన కార్ల తయారీ సంస్థ రెనో..దేశీయ మార్కెట్లో మరింత పట్టు సాధించడానికి ప్రయత్నాలను వేగవంతం చేసింది. వచ్చే మూడేండ్లకాలంలో దేశీయ మార్కెట్లోకి ఐదు సరికొత్త మాడళ్లను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు కంపెనీ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.గతేడాది సంస్థ విక్రయాలు స్తబ్దుగా నమోదయ్యాయని, ఈసారి పుంజుకునే అవకాశం ఉన్నదని రెనో ఇండియా సీఈవో, ఎండీ వెంకట్రామ్ మామిల్లపల్లి తెలిపారు. 2023లో దేశీయంగా 49 వేల యూనిట్ల విక్రయాలు జరిపిన సంస్థ..28 వేల యూనిట్లను ఇతర దేశాలకు ఎగుమతి చేసింది. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న మాడళ్లను ఆధునీకరించి విడుదల చేయనుండటంతో ఈ ఏడాది రెండంకెల వృద్ధి నమోదుకావచ్చునని చెప్పారు.

## భారత్‌లో భారీ పెట్టుబడులు

యూరప్ బయట భారీ పెట్టుబడులు పెట్టబోతున్నట్లు ఇటీవల రెనో ప్రకటించింది. భారత్‌తోపాటు ఇతర దేశాల్లో మార్కెట్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి 3 బిలియన్ల యూరోలను పెట్టుబడిగా పెట్టనున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ నిధులను కొత్త వాహనాలను తీర్చిదిద్దడానికి, రిటైల్ అవుట్‌లెట్లను ఏర్పాటు చేయడానికి వినియోగించనున్నది. మరోవైపు వచ్చే ఐదేండ్లలో విడుదల చేయనున్న ఐదు నూతన మాడళ్లలో నెక్స్ట్ జనరేషన్ కైగర్, ట్రైబర్ ఉన్నాయి. దేశీయ మార్కెట్లోకి ఒకేసాని మూడు మాడళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. వీటిలో రూ.4.69 లక్షలు మొదలుకొని రూ.10.99 లక్షల లోపు ధర కలిగిన క్విడ్, ట్రైబర్, కైగర్‌లు ఉన్నాయి. పాత వాటితో పోలిస్తే కొత్త వాటిలో పది అదనపు ఫీచర్స్ ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రజల అభిరుచులు మారుతున్నాయని, వారికి పెద్ద కార్లు, ఈవీ లేదా హైబ్రిడ్ కార్లపై ఆసక్తి చూపుతున్నారన్నారు.

చౌకైన ఆటోమేటిక్ కారు

దేశంలో అత్యంత చౌకైన ఆటోమేటిక్ కారు అందుబాటులోకి తీసుకొచ్చింది రెనో. ఇప్పటికే క్విడ్ మాడల్‌ను మార్కెట్లోకి విడుదల చేసిన సంస్థ..తాజాగా ఈ మాడల్ ఆటోమేటిక్‌ను పరిచయం చేసింది. రూ.4.69 లక్షల నుంచి రూ.5.95 లక్షల మధ్యలో లభించనున్నది. దేశీయంగా లభిస్తున్న ఆటోమేటిక్ వెర్షన్లలో ఇదే తక్కువ ధర కలిగిన మాడల్ కావడం విశేషం. 14 అదనపు ఫీచర్స్‌తో రూపొందించిన ఈ మాడల్‌లో సీట్ బెల్ట్ రీమైండర్, ఎలక్ట్రానిక్ స్టేబులిటీ కంట్రోల్, ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్ వంటివి ఉన్నాయి. మారుతికి చెందిన ఎస్-ప్రెస్సో, ఆల్టో కే10 మాడళ్లకు పోటీగా సంస్థ ఈ మాడల్‌ను ప్రవేశపెట్టింది.

# వైట్ కాలర్‌కు గిరాకీ నై

## డిసెంబర్‌లో 16 శాతం తగ్గిన హైరింగ్

## ఆచితూచి అడుగులేస్తున్న ఐటీ, ఇతర రంగాలు

## నౌకరీ జాబ్‌స్పీక్ ఇండెక్స్‌లో వెల్లడి

**ముంబై,**

దేశంలో వైట్ కాలర్ ఉద్యోగ నియామకాలు తగ్గుముఖం పట్టాయి. 2022 డిసెంబర్‌తో పోల్చితే 2023 డిసెంబర్‌లో 16 శాతం పడిపోయినట్టు తేలింది. ఐటీ, బీపీవో, విద్య, రిటైల్, ఆరోగ్య సంరక్షణ రంగాల్లోని కంపెనీలు ఆచితూచి అడుగులు వేస్తుండటమే ఇందుకు కారణమని మంగళవారం విడుదలైన నౌకరీ.కామ్ సర్వే చెప్తున్నది. 'ఐటీయేతర రంగాల్లో గత ఏడాది నవంబర్‌తో పోల్చితే డిసెంబర్‌లో నియామకాలు 2 శాతం పెరిగినట్టు మేము గమనించాం. అయితే ఐటీ రంగంలో ఈ రకమైన పరిస్థితులు లేవు. దీనివల్లే డిసెంబర్‌లో ఓవరాల్ ఇండెక్స్ 16 శాతం దిగజారింది. చూస్తుంటే ఐటీ రంగంలో హైరింగ్ తిరిగి పుంజుకోవాలంటే చాలా సమయమే పట్టేలా ఉన్నది' అని నౌకరీ జాబ్‌స్పీక్ ఇండెక్స్‌ను విశ్లేషిస్తూ నౌకరీ.కామ్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ పవన్ గోయల్ అన్నారు.

### ఇదీ సంగతి..

నౌకరీ జాబ్‌స్పీక్ ఇండెక్స్ వివరాల ప్రకారం 2022 డిసెంబర్‌తో పోల్చితే గత నెల బీపీవో రంగంలో 17 శాతం నియామకాలు తగ్గాయి. ఆ తర్వాత ఎడ్యుకేషన్, రిటైల్ రంగాల్లో 11 శాతం చొప్పున హైరింగ్ కార్యకలాపాలు నీరసించాయి. హెల్త్‌కేర్ రంగంలోనూ 10 శాతం కొత్త ఉద్యోగ నియామకాలు పడిపోయినట్టు స్పష్టమైంది. ఇక ఐటీ రంగంలో అత్యధికంగా 21 శాతం హైరింగ్ యాక్టివిటీస్ క్షీణించాయి. 2023 నవంబర్‌తో చూసినా 4 శాతం తగ్గాయి. దేశ, విదేశీ ఆర్థిక వ్యవస్థల్లో చోటుచేసుకుంటున్న ప్రతికూల మార్పులు.. ఆయా రంగాల్లోని హైరింగ్ కార్యకలాపాలకు బ్రేక్ వేస్తున్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ముఖ్యంగా అమెరికా, ఐరోపాల్లో భారతీయ ఐటీ సంస్థలకు తగ్గిన ప్రాజెక్టుల ప్రభావం.. జాబ్ మార్కెట్‌పై స్పష్టంగా కనిపిస్తున్నట్టు వారు పేర్కొంటున్నారు. ఈ క్రమంలోనే 2023లో ఐటీ రంగానికి గడ్డు కాలం నడిచిందని, కేవలం 700 ఉద్యోగాలే పెరిగాయని గుర్తుచేస్తున్నారు. 2022లో ఏకంగా 2.67 లక్షల ఉద్యోగ నియామకాలు జరిగాయని చెప్తున్నారు. ఆయా సంస్థలు చేపట్టిన లేఆఫ్‌లు.. హైరింగ్ సెంటిమెంట్‌ను బాగా దెబ్బతీశాయన్న అభిప్రాయాలూ గట్టిగా వినిపిస్తున్నాయి. కృత్రిమ మేధస్సు వినియోగం పెరుగుతుండటంతో కంపెనీలు మ్యాన్ పవర్‌ను తగ్గించే దిశగా అడుగులు వేస్తున్నాయని ఇండస్ట్రీ నిపుణులు ప్రస్తుత పరిస్థితుల్ని విశ్లేషిస్తున్నారు.

### ఈ రంగాల్లో దూకుడు..

డాటా సైంటిస్టులు, ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజినీర్లు, ఆటోమేషన్ ఇంజినీర్లకు గిరాకీ బాగుందని తాజా సర్వే వెల్లడించింది. ఐటీ ఇండస్ట్రీలో నియామకాలు అరకొరగా ఉన్నా.. ఇక్కడ మాత్రం హైరింగ్ పెద్ద ఎత్తున సాగుతున్నదని చెప్పింది. అయితే చమురు, గ్యాస్ రంగంలో కొత్త ఉద్యోగావకాశాలు ఆశించిన స్థాయిలో లేవన్న నౌకరీ.కామ్.. ఆతిథ్య రంగంలో మాత్రం 4 శాతం పెరిగినట్టు తెలిపింది. ఈ రంగంలో ముంబై, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లలో ఉద్యోగ వృద్ధి బాగున్నది. ఇక ఔషధ రంగంలోనూ హైరింగ్ 2 శాతం పెరగగా.. అహ్మదాబాద్, వడోదర, ముంబైల్లో గరిష్ఠ వృద్ధి కనిపించింది.

### హైదరాబాద్‌లో డౌన్

హైదరాబాద్‌లో గత నెల హైరింగ్ కార్యకలాపాలు మందగించినట్టు ఈ సందర్భంగా నౌకరీ.కామ్ తెలియజేసింది. డిసెంబర్‌లో ఆయా రంగాల్లో ఉద్యోగ నియామకాలు 23 శాతం పడిపోయినట్టు ప్రకటించింది. నిజానికి కేసీఆర్ ప్రభుత్వంలో రాష్ట్ర ఐటీ రంగం కొత్త పుంతలు తొక్కిన విషయం తెలిసిందే. ఐటీ ఎగుమతుల్లోనూ బెంగళూరుకు గట్టి పోటీనిచ్చిన సంగతీ విదితమే. ఆఫీస్ స్పేస్‌లో, యువకుల్లో నైపుణ్యం-ప్రతిభకు సంబంధించైనా, ప్రభుత్వం తరఫున అందే మద్దతులోగానీ లోటన్నదే లేదు. దీంతోనే ఇక్కడి యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు దక్కాయి. ఇది యావత్తు పరిశ్రమే అంగీకరించింది. అయితే కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తొలి నెలే.. ఉద్యోగ నియామకాల్లో ఈ క్షీణత ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్ని దక్కించుకోగా.. అంతకుమించి అటు మార్కెట్, ఇటు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా నిలుస్తున్నది.



# నిఫ్టీ ...23,500

## ఈ ఏడాది చివరికల్లా.. టార్గెట్‌ను పెంచిన గోల్డ్‌మాన్ శాక్స్

**న్యూఢిల్లీ,**

జీడీపీ వృద్ధి అంచనాలు మెరుగుపడటంతోపాటు వడ్డీ రేట్ల బాట పట్ల స్పష్టత రావడంతో అంతర్జాతీయ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ గోల్డ్‌మాన్ శాక్స్ నిఫ్టీ-50 లక్ష్యాన్ని పెంచింది. ఈ ఏడాది చివరికల్లా 23,500 పాయింట్లకు చేరుతుందని తాజా అంచనాల్లో వెల్లడించింది. నవంబర్ నెలలో విడుదల చేసిన 21,800 పాయింట్ల లక్ష్యాన్ని కేవలం రెండు నెలల్లోనే పెంచింది. మంగళవారం నిఫ్టీ ముగింపు విలువ 21,545 పాయింట్లతో పోలిస్తే 2024 చివరినాటికి మరో 8.5 శాతం ర్యాలీని గోల్డ్‌మాన్ శాక్స్ అంచనా వేస్తున్నది.గత రెండు నెలలుగా అంతర్జాతీయ స్థూల ఆర్థిక వాతావరణం సానుకూలంగా మారిందని ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ పేర్కొంటూ యూఎస్ వృద్ధి పటిష్ఠంగా ఉంటుందని, యూఎస్, ఇతర ఆసియా దేశాల్లో వడ్డీ రేట్ల కోతలు త్వరితంగా జరుగుతాయని, డాలరు విలువ మరింత తగ్గుతుందన్న అంచనాలు నెలకొన్నాయని వివరించింది. అక్టోబర్ కనిష్ఠస్థాయి నుంచి 15 శాతం ర్యాలీ జరపడం ద్వారా పలు సానుకూల అంశాల్ని మార్కెట్ పాక్షికంగా డిస్కౌంట్ చేసుకున్నప్పటికీ, మెరుగైన వృద్ధి, రేట్ల కోతల అంచనాలతో నిఫ్టీ ఇండెక్స్ టార్గెట్‌ను పెంచుతున్నట్టు గోల్డ్‌మాన్ తెలిపింది.

**కార్పొరేట్ లాభాల్లో 20 శాతం వృద్ధి**

భారత్‌లో కార్పొరేట్ల లాభాలు ఈ ఏడాది కూడా రెండంకెల్లో వృద్ధిచెందుతాయని ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ అంచనా వేసింది. 2023లో ఎంఎస్‌సీఐ ఇండియా ఇండెక్స్‌లో ఉన్న కంపెనీల లాభాల వృద్ధి అంచనా 20 శాతంకాగా, 2024లో 15 శాతం, 2025లో 14 శాతం చొప్పున పెరుగుతాయని భావిస్తున్నట్టు తెలిపింది. వృద్ధి అన్ని రంగాల్లోనూ ఉంటుందని, కార్పొరేట్ల ఆదాయ, లాభాల వృద్ధితో రానున్న సంవత్సరాల్లో ఇండెక్స్ రాబడులు పెరుగుతాయని పేర్కొంది.

**అమ్మకాల ఒత్తిడిలో మార్కెట్లు**

దేశీయ స్టాక్ మార్కెట్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. ప్రారంభంలో భారీగా లాభపడిన సూచీలు చివరి గంటలో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపడంతో భారీ లాభాలను నిలుపుకోలేకపోయింది. ఇంట్రాడేలో 680 పాయింట్లు పెరిగిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 30.90 పాయింట్లు అందుకొని 71,386.21 వద్దకు చేరుకోగా, నిఫ్టీ కూడా 31.95 పాయింట్లు ఎగబాకి 21,544.85 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో సూచీ 211.45 పాయింట్లు పెరిగిన విషయం తెలిసిందే.మార్కెట్లో లార్సెన్ అండ్ టుబ్రో షేరు 1.55 శాతం బలపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టాటా మోటర్స్, సన్ ఫార్మా, టాటా స్టీల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, నెస్లె, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్‌లు నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే రియల్టీ 2.52 శాతం, పవర్ 1.10 శాతం, ఆటో 1.02 శాతం, హెల్త్‌కేర్, క్యాపిటల్ గూడ్స్ షేర్లకు మదుపరుల మద్దతు లభించింది. కానీ, ఎఫ్‌ఎంసీజీ, టెలికం, బ్యాంకింగ్, కన్స్యూమర్ డ్యూరబుల్ షేర్లు నష్టపోయాయి.



# తెలంగాణలో కొత్త విద్యుత్ పాలసీ

## వివిధ రాష్ట్రాల విద్యుత్తు విధానాలపై అధ్యయనం

## పక్కాగా విద్యుత్ సరఫరాకు ప్రణాళికలు

## నిరంతర విద్యుత్..గృహజ్యోతిపై సిఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి

తెలంగాణలో కొత్త విద్యుత్ పాలసీ తేవాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. విద్యుత్తు రంగ నిపుణులు, వివిధ రాష్ట్రాల విద్యుత్తు విధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి, శాసనసభలో చర్చించి తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర విద్యుత్తు విధానాన్ని అమలు చేయాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో బుధవారం సుదీర్ఘంగా సమీక్షించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, డి.శ్రీధర్ బాబులతో కలిసి నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో విద్యుత్తు వినియోగం, 24 గంటలపాటు నిరంతర విద్యుత్తు సరఫరా, విద్యుత్తు సంస్థల ఉత్పత్తి, కొత్తగా ఉత్పత్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికల్లో ఇచ్చిన గృహజ్యోతి పథకానికి 2వందల యూనిట్లను అందించడానికి తీసుకోవాల్సిన చర్యలు వంటివాటిపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, వివిధ విద్యుత్ కంపెనీల నుంచి విద్యుత్ కొనుగోళ్లు, రాష్ట్రంలో విద్యుత్ వినియోగం, డిస్కమ్ల పనితీరు, ఆర్థిక పరిస్థితిపైనా వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత 2014 నుంచి ఇప్పటిదాకా విద్యుత్ కంపెనీలకు, విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) మధ్య జరిగిన ఒప్పందాలు, ఆ ఒప్పందాల్లోని అంశాలు, విద్యుత్తుకు చెల్లించిన ధరలు వంటివాటిపై సమగ్రంగా అధ్యయనం చేసి, పూర్తి వివరాలను అందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్థిక సంవత్సరాల వారీగా జరిగిన ఒప్పందాలను, వాటిలోని అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కువ ధర చెల్లించే విధంగా జరిగిన ఒప్పందాలకు కారణాలేమిటో కూడా నివేదించాలని ఆదేశించారు. బహిరంగ మార్కెట్లో ఎక్కడ తక్కువ ధరకు విద్యుత్ లభిస్తుందో, ఆ కంపెనీల నుంచే విద్యుత్ కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పటిదాకా సరైన విద్యుత్ పాలసీని రూపొందించడకపోవడంతో వివిధరకాల ఇబ్బందులు, సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విద్యుత్తు విధానాలను అధ్యయనం చేయాలని, ఆ రాష్ట్రాల్లోని విద్యుత్తు పరిస్థితులు, మెరుగైన విధానం ఏ రాష్ట్రంలో ఉందో అధ్యయనం చేసి, నివేదికలను ఇవ్వాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని రాష్ట్రాలకంటే మెరుగైన విద్యుత్తు విధానాన్ని తెలంగాణలో అమలుచేయడానికి నిపుణులతో చర్చించి, అసెంబ్లీలోనూ అన్ని రాజకీయపార్టీల ప్రజా ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించి, సరికొత్త విద్యుత్ పాలసీని తీసుకు వస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి తీరాలని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలలో ఒకటైన గృహజ్యోతి పథకం ద్వారా ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వ పరంగా విద్యుత్తు ఉత్పత్తిని పెంచడానికి, మరిన్ని విద్యుత్ సంస్థలను ఏర్పాటు చేయడానికి ఉన్న అవకాశాలను, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ దుర్వినియోగాన్ని అరికట్టాలని, నాణ్యతను పెంచాలని సూచించారు. విద్యుత్తును నిరంతరం సరఫరా చేయడంలో ఎలాంటి అవాంతరాలు రాకుండా పటిష్టంగా, ముందస్తు చర్యలను చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# పిసిసి చీఫ్ కోస జగ్గారెడ్డి యత్నాలు

## ఢిల్లీ పర్యటన అందుకే అన్న అనుమానాలు



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి

ఇప్పటికిప్పుడు తెలంగాణ పిసిసి పదవిని మార్చే యోచన అధిష్టానికి లేదు. ఇక్కడ అధికారంలోకి వచ్చిన తరవాత వస్తున్న పార్లమెంట్ ఎన్నికలు కావడంతో పిసిసి చీఫ్ పదవిని కొత్తవారికి అప్పగించే యోచనలో కాంగ్రెస్ లేదు. అయినా కొందరు పైరవీలు మొదలు పెట్టారు. ఎపిలో మాత్రం అధికారంలోకి వచ్చేందుకు వ్యూహాలు పన్నుతోంది. ఈ క్రమంలో అక్కడ షర్మిలను పిసిసి చీఫ్‌ను చేస్తారని అనుకుంటున్నారు. అక్కడ ప్రస్తుత పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజను మార్చడం ఖాయంగ కనిపిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ఢిల్లీ టూర్ ఆసక్తి కలిగిస్తోంది. ఆయన ఎప్పటినుంచో పిసిసి చీఫ్ పదవిపై కన్నేశారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి నెలరోజులు గడిచాయి. పాలనపరంగా అన్ని విభాగాలపై క్రమంగా పట్టు సాధిస్తున్నారు. సీఎం పదవీతోపాటు టీ పీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి ఉన్నారు. 2, 3 నెలల్లో లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఆ లోపు టీ పీసీసీ చీఫ్‌ను నియమించాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తుందని విశ్వసనీయ సమాచారం. టీపీసీసీ చీఫ్ పోస్ట్ కోసం సీనియర్ నేతలు లాబీయింగ్ చేస్తున్నారు. టీ పీసీసీ చీఫ్ పోస్ట్ రేసులో ముందు వరసలో జగ్గారెడ్డి ఉన్నారు. ప్రస్తుతం ఆయన పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవీలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ సీటు సంగారెడ్డి నుంచి ఓడిపోయారు. లేదంటే మంత్రి పదవీ వరించేదని అతని సన్నిహితులు చెబుతుంటారు. పీసీసీ అధ్యక్ష పదవీ కోసం జగ్గారెడ్డి ఢిల్లీ వెళ్లి లాబీయింగ్ చేస్తున్నారు. అధ్యక్ష పదవీ కావాలని అడుగుతున్నారు. పదవీ ఇచ్చేందుకు వెనకాడితే తనకు ఎమ్మెల్సీ పదవీ ఇవ్వాలని జగ్గారెడ్డి అడిగే అవకాశం ఉంది. ఎమ్మెల్సీ అయిన తర్వాత మంత్రి అవడం ఈజీ అనే సంగతి తెలిసిందే. రేవంత్ ప్రభుత్వంలో మరో ఏడు మంత్రి పదవులకు ఛాన్స్ ఉంది. అందులో ఒక పోస్ట్‌పై జగ్గారెడ్డి కన్నేసినట్టు తెలుస్తోంది. మెదక్ లోక్ సభ నుంచి కూతురు జయారెడ్డి లేదంటే సతీమణి నిర్మలకు సీటు ఇవ్వాలని కోరుతున్నారని తెలిసింది. జగ్గారెడ్డి తర్వాత రేసులో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఉంటారు. జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోవడంతో మంత్రి పదవీ మిస్సయ్యింది. తప్పకుండా బెర్త్ దక్కేదని విశ్లేషకులు చెబుతున్నారు. ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ మంత్రిగా సీఎం రేవంత్ అవకాశం ఇవ్వలేదు. మంత్రివర్గ విస్తరణలో తీసుకుంటారనే గ్యారంటీ లేదు. టీ పీసీసీ చీఫ్ పదవీ వైపు జీవన్ రెడ్డి చూస్తున్నారు. వీరిద్దరితోపాటు గడ్డం వివేకానంద, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్లు కూడా టీ పీసీసీ చీఫ్ పోస్ట్ కోసం వినిపిస్తున్నాయి.

# బచ్చన్నపేటలో ప్రజా పాలన కంప్యూటరికరణ కేంద్రం తనిఖీ: అదనపు కలెక్టర్



జనగామ, అక్షిత ప్రతినిధి:

ప్రజా పాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ కార్యక్రమాన్ని బచ్చన్నపేట మండల కేంద్రంలోబుధవారం రోజున తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు తగిన సూచనలు జారీ చేశారు. ఆయన వెంట జడ్పీ సీఈవో అనిల్ కుమార్,తహసిల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ ,పంచాయతీ కార్యదర్శులు,డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల క్యాలెండర్ ఆవిష్కరణ:ఎమ్మెల్యే పళ్ళ

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా కేంద్రంలో బుధవారం రోజు జనగామ పట్టణంలోని వికాస్ నాగర్, ఎమ్మెల్యే నివాసం నందు తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సమితి (టి ఆర్ డి ఎస్ – జనగామ జిల్లా) వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలండర్ ఆవిష్కరణ, కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించిన, లిజనగామ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి




# ఎంపి సీట్ల కోసం బిజెపి పక్కా వ్యూహం

## అయోధ్యను బాగా హైలెట్ చేసేలా ప్రచారం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:

పార్లమెంట్ ఎన్నికలు సమిపిస్తున్న తరుణంలో బీజేపీ అగ్రనేతలు మెజార్టీ సీట్లు సాధించడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు.పార్లమెంట్ ఎన్నికలో బీజేపీ అంతుచిక్కని వ్యూహంతో ముందుకు వెళ్లనున్నట్లు స్పష్టమవుతోంది. తెలంగాణలో మెజారిటీ ఎంపీ సీట్లు గెలుచుకునే దిశగా బీజేపీ అడుగులు వేస్తోంది. పదిహేడు స్థానాలకు ఇంచార్జిలను ప్రకటించి ఎన్నికల శంఖారావం మోగించిన కమల సేన వ్యూహం పై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. పార్లమెంట్‌లో పది స్థానాలు పక్కాగా గెలవాలి అని టార్గెట్ పెట్టుకున్న బీజేపీ దానికి అనుగుణంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే ఇంచార్జిల అంశాన్ని బీజేపీ పెద్దలు చాల కీలకంగా తీసుకున్నారు. కాంగ్రెస అధికారంలో ఉండండతో పాటు, విపక్ష బిఆర్ఎస్ కూడా పోటీని తట్టుకుని ఎంపి సీట్లను గెల్చుకునే వ్యూహాలను అమలు చేయాలని చూస్తోంది. ప్రధానంగా అయోధ్యతో పాటు పలు జాతీయ అంశాలపై ఫోకస్ పెడుతోంది. అలాగే కాంగ్రెస్‌పైనా అప్పుడే విమర్శలను ఎక్కుపెడుతోంది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని ముఖ్య నాయకులకు బాధ్యతలు అప్పగించింది. అయితే 17 ఎంపీలకు ఇంచార్జిలను నియమించిన విధానం చూస్తే ఇంచార్జీలే అభ్యర్థులు అవ్వనున్నారా అనే అనుమనాం కూడా వస్తోంది. అన్ని సీట్లలో కాకపోయినా కొన్ని స్థానాల్లోనైనా ఇంచార్జిలకు సీట్లు ఇస్తారా అనే చర్చ పార్టీలో జోరందుకుంది. ఇక ఎంపీ స్థానానికి కూడా పార్టీలో డిమాండ్ నెలకొంది. ఒక్కో సీట్ కోసం ఏకంగా ముగ్గురు నుంచి నలుగురు ఆశావాహులు ఢిల్లీ స్థాయి నుంచి పైరవీలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సిట్టింగ్ ఎంపీలతో పాటు సీనియర్ నాయకులు కూడా సీట్ల కోసం పోటీ పడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 8 మంది ఎమ్మెల్యేలతో పాటు మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు ఎంపీ లక్ష్మణ్ కూడా ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన వారికి బాధ్యతలు ఇవ్వడం వల్ల ఉపయోగం ఉంటుందని భావిస్తున్నారు. ఎమ్మెల్యేలుగా తాము అవలంబించిన గెలుపు వ్యూహాన్ని ఎంపీ ఎన్నికల్లో ఉపయోగిస్తారన్న ఆలోచలో అధిష్టానం ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా ఎక్కడ ఇబ్బందులు రాకుండా ప్రచారంతో పాటు పోల్ మేనేజ్ మెంట్ పక్కాగా ఉంటుందని బీజేపీ ముఖ్య నాయకులు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే వారికి ఇంచార్జి బాధ్యతతలు ఇచ్చినట్లు తెలుస్తోంది. గెలిచిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో పాటు మాజీలు అందరికీ తమ సొంత పార్లమెంట్ నియోజవర్గ బాధ్యతలు అప్పటించారు. దీనివల్ల అసెంబ్లీ నియోజక వర్గాలను ప్రభావితం చెయ్యడంతో పాటు పక్క నియోజవర్గాలను కూడా కోఆర్డినేట్ చేసుకోవచ్చునేది పార్టీ అగ్ర నేతల వ్యూహంగా తెలుస్తోంది. నాలుగు సీట్లను గతంలో గెల్చుకోగా మోడీ ఛరిష్మాతో మరో 8 సీట్లను ఖాతాలో వేసుకోవాలని చూస్తోంది. అయోధ్య అంశాన్ని బాగా ప్రచారం చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఇదే తమను గట్టెక్కించగలదని నేతలు భావిస్తున్నారు.



# 22న అయోధ్యలో మద్యం, మటన్ షాపుల మూసివేత

అయోధ్య, అక్షిత ప్రతినిధి:

ఈ నెల 22న అయోధ్యలో జరిగే శ్రీ రాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవానికి చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ వేడుకను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉత్తర్ ప్రదేశ్ లోని యోగి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీ రాముడి ప్రాణ ప్రతిష్ట రోజున రాష్ట్రంలో మద్యం షాపులు మూసేయాలని ఆదేశాలు జారీ చేసింది. మాంసాన్ని కూడా అమ్మరాదని స్పష్టం చేసింది. అదే విధంగా స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించింది. కాగా అయోధ్యలో ఆరంచెల భద్రత వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 600 సీసీ కెమెరాలతో భద్రతను పర్యవేక్షిస్తోంది.

# మధురై కోర్టుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

## మాణిగంఠాకూర్ పరువునష్టం కేసులో హాజరు

మధురై, అక్షిత ప్రతినిధి:

తెలంగాణ కాంగ్రెస్ మాజీ ఇన్‌ఛార్జ్, ఎంపీ మాణిక్కం ఠాగూర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో షేర్ చేసిన ఫోటోలు రాజకీయంగా మరింత వేడిరాజేశాయి. ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధురై కోర్టు ఆవరణలో కూర్చొని ఉన్న ఫొటోలను మాణిక్కం ఠాగూర్ షేర్ చేసి తనపై వచ్చిన ప్రతి ఆరోపణపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ స్పష్టంచేశారు. మాణిక్కం ఠాగూర్ వేసిన పరువునష్టం దావా కేసులో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు మధురై కోర్టుకు హాజరయ్యారు. వీరు కోర్టు ఆవరణలో కూర్చున్న ఫోటోలను 'ఎక్స్' వేదికగా షేర్ చేసిన ఠాగూర్.. 'మాపై వచ్చిన ప్రతి ఆరోపణపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. వారు నాపై చేసిన తప్పుడు ఆరోపణలపై స్పందిస్తూ మధురై కోర్టులో పరువు నష్టం కేసు వేశాను. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సుధీర్ రెడ్డి ఇద్దరూ మదురై కోర్టుకు హాజరుకాగా.. ధర్మాసనం వారిపై ఎన్‌బిడబ్ల్యూ (నాన్ బెయిలబుల్ వారంట్) జారీ చేసింది..' అంటూ ఎక్స్‌లో రాశారు.

# ప్రజాపాలన దరఖాస్తుల్లో లబ్ధిదారులకు న్యాయం

## ఆరుగ గ్యారెంటీలను అమలుచేసి తీరుతాం: తుమ్మల

ఖమ్మం, అక్షిత ప్రతినిధి:

గత ముఖ్యమంత్రి మాటలకే పరిమితమై ప్రజాసంక్షేమ కార్యక్రమాలు తుంగలో తొక్కారని మాజీ సిఎం కెసిఆర్‌పై మంత్రి తుమ్మల విమర్శించారు. ఈనాటి ముఖ్యమంత్రి ప్రజల వద్దకు పంపించి ప్రజల ముందే ఆ కార్యక్రమాలు చేసుకోమని చెప్పారన్నారు. ఆరు గ్యారెంటీలు పేద ప్రజలు కోరుకునే కనీస అవసరాలని చెప్పుకొచ్చారు.ఎంత డబ్బు, అహంకారం, అధికారం ఉన్నా ప్రజల ముందు దిగదుడుపే అని తెలంగాణ ప్రజలు నిరూపించారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అందరం ఏది కాదనుకున్నామో, వద్దనుకున్నామో దానికి అనుగుణంగా పనిచేయాలన్నారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులలో ఎవరైతే నిజంగా అర్హులో వారిని గుర్తించాల్సిన బాధ్యత ఉందన్నారు. అధికారులు కూడా నిజమైన అర్హులకు ఇస్తే అది ఇందిరమ్మ రాజ్యం అవుతుందన్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ పంటకాలానికి ఖమ్మం జిల్లాలోకి గోదావరి జలాలు ప్రవేశిస్తాయని స్పష్టం చేశారు. తప్పకుండా మా పదవీ కాలంలోనే ఆ నీళ్లు మీకు రావాలని మేము ప్రయత్నం చేస్తున్నాం అని చెప్పారు. జాతీయ రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమం అన్నింటినీ పూర్తి చేసే బాధ్యత తాము తీసుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# ఎంత పెద్ద సెలబ్రెటీ అయినా.. ఈయన చెప్పింది చేయాల్సిందే!!



ఆరోగ్యంతోనే ఆకర్షణ. పోషకాలతోనే ఉత్సాహం. జీవనశైలితోనే నిత్య యవ్వనం. సినిమా తారలకు అవసరమైన అర్హతలే ఇవన్నీ. అందాన్ని, ఆరోగ్యాన్ని, ఆకర్షణను నిలబెట్టుకోవడంలో ఫిల్మ్‌స్టార్స్‌కు తనవంతు సాయం చేస్తాడు ఇంటిగ్రేటివ్ లైఫ్‌స్టైల్ ఎక్స్‌పర్ట్ కాటిన్హో. మందుమాకులతో పనిలేకుండా, స్టెరాయిడ్స్ అవసరమే రాకుండా.. సినిమాలో పాత్రకు తగినట్టు హీరో, హీరోయిన్ శరీరాకృతిని తీర్చిదిద్దడమే తన బాధ్యత.

సీన్.. ఒకటి

'ఈ సినిమాలో మీది మిడిల్ ఏజ్ క్యారెక్టర్ బాబూ! ఇంకో పది కిలోలు పెరిగితే పర్ఫెక్ట్. షూటింగ్ స్టార్ట్ కావడానికి రెండు నెలల సమయమే ఉంది' డైరెక్టర్ నసుగుతాడు.

తప్పుతుందాహీరోగారికి? 'ఓ ఎస్. అలాగే చేద్దాం' మాటిచ్చేస్తాడు.

అంతటి కథానాయకుడు అంత వేగంగా ఒప్పుకొనేసరికి డైరెక్టర్ ఆనందభరితుడు అవుతాడు. 'మన సినిమా మరో మాయాబజార్. పుణె ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులకు నాన్ డిటెయిల్డ్ పాఠంగా నిలబడుతుంది' అంటూ పులకరించిపోతాడు.

కానీ, అంత వేగంగా బరువు పెరగడం ఎలా?

సీన్.. రెండు

'మన మూవీలో మీరు కాలేజ్ స్టూడెంట్ బాబూ! కొత్తమ్మాయిని హీరోయిన్‌గా తీసుకున్నాం. పందొమ్మిదేండ్ల టీనేజ్ గాళ్. మీరు పది కిలోలు తగ్గితే కానీ.. స్టూడెంట్ లుక్ రాదని ప్రొడ్యూసర్ అంటున్నారు. మిమ్మల్ని ఎలా కన్విన్స్ చేయాలో తెలియక..' డైరెక్టర్ నీళ్లు నములుతుండగానే కథానాయకుడు కరిగిపోయి కమిట్‌మెంట్ ఇచ్చేస్తాడు.'నెల రోజుల్లో కొత్తలుక్‌తో షూటింగ్‌కు వచ్చేస్తాగా..' హీరోగారి ఉత్సాహం చూసి ప్రొడ్యూసర్ పొంగిపోతాడు. 'మన మూవీ పాన్ ఇండియాలో పండగ చేసుకుంటుంది బాబూ. ఇది నా వాగ్దానం. అప్పటివరకూ గడ్డం తీయను. తల దువ్వుకోను. ఈ జీన్స్ ప్యాంట్ మార్చబోను' అంటూ భీష్మ ప్రతిజ్ఞలు చేసేస్తాడు.

అయితే, ఆ స్పీడులో బరువు తగ్గడం ఎలా?

సీన్.. మూడు

'బాబూ! ఓ బ్రహ్మాండమైన స్టోరీతో వచ్చాను. తమిళ డైరెక్టర్. మలయాళ కొరియోగ్రాఫర్. ముంబై హీరోయిన్. లండన్ లొకేషన్. హాలీవుడ్ స్టంట్ మాస్టర్. కోట్లు కుమ్మరిస్తానంటున్నాడు కలకత్తా ప్రొడ్యూసర్. కానీ ఒకటే సమస్య. హీరోకు సిక్స్‌ప్యాక్ ఉండాల్సిందే. కానీ తమరు కాస్త బొద్దుగా%ౌా%! కొంత వర్కవుట్ చేస్తే.. ప్రాజెక్ట్ వర్కవుట్ అవుతుంది. ఎలాగోలా..' ఇండస్ట్రీ మిత్రుడు బలవంతపెడతాడు. అవుననలేని పరిస్థితి. కాదనలేని మొహమాటం. బ్లాంక్ చెక్ ముందుపెట్టేసరికి బాబు పెన్ను సంతకానికి సిద్ధమైంది. మనలో మాట, సిక్స్ ప్యాక్ కుదుర్తుందా?ఎవరైనా సరే.. అమాంతం బరువు పెరగడం, హఠాత్తుగా బరువు తగ్గడం, వాయువేగంతో సిక్స్ ప్యాక్ సాధించడం.. అసాధ్యం. కొన్నిసార్లు సాధ్యమే అయినా ఆరోగ్యానికి ప్రమాదకరం. సరిగ్గా అప్పుడే, లూక్ కాటిన్హో రంగంలో దిగుతాడు. ఇతను ఇంటిగ్రేటివ్ లైఫ్‌ట్కస్టైల్ ఎక్స్‌పర్ట్. గోవాలో పుట్టాడు. ప్రపంచాన్ని చుట్టేస్తుంటాడు. నటులకు శరీరమే పెట్టుబడి. యవ్వనంగా, ఆరోగ్యంగా కనిపించినంత కాలం అవకాశాలకు కొదువ లేదు. కానీ అదంత సులభం కాదు. వేళాపాళా లేని షూటింగ్‌లతో కంటినిండా నిద్ర ఉండదు. టేక్‌లు, రీ టేక్‌ల పుణ్యమాని తీవ్ర అలసట వేధిస్తూ ఉంటుంది. ప్రయాణాల కారణంగా జీవన చక్రం గతి తప్పుతుంది. దురలవాట్ల కారణంగా కొందరిని ఊబకాయం, అధిక రక్తపోటు తదితర సమస్యలూ ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటి ఇబ్బందుల్ని తొలగించడమే కాటిన్హో వ్యాపకం. ఆ పనిమీద ముంబై నుంచి హైదరాబాద్ వస్తుంటాడు. ఎంతోమంది సెలెబ్రిటీలను కలుస్తుంటాడు. ఆ జాబితాలో సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కూడా ఉన్నారు. 'మహేశ్ కుటుంబాన్ని ప్రేమిస్తారు. సినిమాలంటే ప్రాణం. ఆ రెండూ బ్యాలెన్స్






చేసుకోవాలంటే పరిపూర్ణ ఆరోగ్యంతో ఉండాలి. బరువు పెరిగినా తగ్గినా, సిక్స్‌ప్యాక్ అయినా సెవెన్‌ప్యాక్ అయినా.. నేల విడిచి సాము చేయకూడదు. ఆరోగ్యాన్ని పణంగా పెట్టకూడదు. ఆ విషయం తనకు తెలుసు. అందుకే, తన వ్యక్తిగత ట్రెయినర్‌తో సమన్వయం చేసుకుంటూ నా వంతు సలహాలు ఇస్తుంటాను. ఆయనలానే శరీరాన్ని గౌరవిస్తాను' అంటాడు కాటిన్హో. మహేశ్‌బాబు ఏక్‌దమ్ ఫిట్‌గా ఉంటారు. అయినాసరే ఆయన వ్యాయామాన్ని, నిద్రను, పోషకాలను మేం బేరీజు వేస్తూ ఉంటాం. విటమిన్లు, ఖనిజాల లోపాలపై అప్రమత్తం చేస్తాం. బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్‌కు అవసరమైన సలహాలు, చిట్కాలు అందిస్తాం. ఫిట్‌నెస్ గురించి తనకు మంచి అవగాహన ఉంది. చాలా క్రమశిక్షణగా ఉంటారు.

జాబితా పెద్దదే

కాటిన్హో సెలెబ్రిటీ క్లయింట్స్ జాబితా పెద్దదే. శిల్పా శెట్టితో మొదలైంది. తమన్నా, అనుష్క, షాహిద్‌కపూర్, విద్యాబాలన్, హృతిక్ రోషన్‌తో పాటు పేరు వెల్లడించడానికి ఇష్టపడని అనేకమంది తారలు ఉన్నారు. 'లైఫ్‌ట్కస్టైల్ మెడిసిన్‌లో మందులు ఉండవు. ఎంతసేపు పడుకుంటారు, ఏం తింటారు, ఎంతసేపు సూర్యరశ్మిని ఆస్వాదిస్తారు, కుటుంబానికి కేటాయిస్తున్న సమయం ఎంత.. అన్నదీ గమనిస్తాం. మనిషిని బట్టి వైద్యం మారుతుంది' అని వివరిస్తారు కాటిన్హో.





# హోదాపై జాతీయ పార్టీల జలకాలాట

**2024, జనవరి 4న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర జల్‌శక్తి శాఖమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిశారు. వాళ్లు సదరు మంత్రిని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వాలని కోరినట్టు పలు పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వార్తలు వెలువడ్డాయి. అయితే కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ%ౌా%**



**'దేశంలోని ఏ ప్రాజెక్టుకు ఇప్పుడు జాతీయ హోదా ఇవ్వడం లేదు. కానీ, ఏదేని పథకం కింద పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి దాని అంచనాలో 60 శాతం నిధులు ఇస్తామని షెకావత్ హామీ ఇచ్చారు' అని ప్రకటించడం విడ్డూరం.మన్మోహన్ నేతృత్వంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏపీ విభజన చట్టంలో భాగంగా తెలంగాణలో కూడా కృష్ణా నదిపైన నిర్మించేటువంటి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా అంశానికి చట్టబద్ధత కల్పిస్తే బాగుండేది. కానీ యూపీఏ ప్రభుత్వం అలా చేయలేదు. ఆ నిర్ణయం తెలంగాణ ప్రజలకు శాపంగా మారింది. నాడు తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తే, రాష్ట్రంలో గెలిచిన నలుగురు బీజేపీ ఎంపీలు నేటికీ రాష్ట్ర ప్రజలను నిర్లక్ష్యం చేస్తూనే ఉన్నారు. వాళ్లు ఎంపీలుగా గెలిచి ఐదేండ్లు పూర్తికావస్తున్నా రాష్ట్రానికి నిధులు తీసుకురావడం పక్కనపెడితే కనీసం ఒక్క ప్రాజెక్టుకైనా జాతీయహోదా తీసుకురాలేకపోయారు.**

2014లో మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అప్పటివరకు ఉన్నటువంటి ఏఐబీపీ, ఆర్ఆర్ఆర్ వంటి పథకాలను ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పీఎంకేఎస్‌వై)గా మార్చింది. పీఎంకేఎస్‌వై పథకం కింద చిన్న చిన్న నీటి పారుదల ప్రాజెక్టులు, డైవర్షన్ కెనాల్స్, ఫీల్డ్ చానెళు్లు, వాటర్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్, చిన్న చిన్న ఎత్తిపోతల పథకాలను నిర్మించేందుకు రాష్ట్రాలకు కేంద్రం నిధులు అందిస్తున్నది. అదేవిధంగా రైతులకు డ్రిపులు, స్ప్రింక్లర్లు, రెయిన్‌గన్నులు ఏర్పాటు చేసుకోవడానికి ఈ పథకం ద్వారా సాయం చేస్తున్నది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్రం 60 శాతం నిధులు ఇస్తామని చెప్పడం నమ్మశక్యంగా లేదు. ఎందుకంటే పీఎంకేఎస్‌వై పరిధిలో అంత పెద్ద మొత్తంలో నిధులు ఉండవనేది జగమెరిగిన సత్యం.మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటన చూసిన తర్వాత నేను ఒక్కసారిగా పదేండ్లు వెనక్కి వెళ్లాను. పద్నాలుగేండ్ల సుదీర్ఘ పోరాటాల అనంతరం 2014లో తెలంగాణ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నేరవేరింది. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నాతో పాటు ఎంతోమంది ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ మంత్రులు,

2014 తర్వాత ఏ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని చెప్పుకొంటూనే ఎన్నికలు వచ్చిన రాష్ట్రంలోని ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తూ లబ్ధి పొందే ప్రయత్నం చేసింది. 2021లో ఉత్తరప్రదేశ్‌లోని సరయూనహర్ ప్రాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతీయ హోదా కల్పించింది. అనంతరం 2022లో యూపీలో అసెంబ్లీ ఎన్నికలు జరుగగా యోగి సర్కార్ రెండోసారి అధికారంలోకి వచ్చింది. యూపీలో ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి అధికారంలోకి వచ్చిన బీజేపీ కర్ణాటకలోనూ అదే ఫార్ములాను పాటించింది. అందులో భాగంగానే కర్ణాటకలోని అప్పర్‌భద్రా ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తున్నట్టు ప్రకటించి ఎన్నికలకు పోయింది. అయితే ఇక్కడ బీజేపీ బొక్కబోర్లా పడ్డది. అయినప్పటికీ తాజాగా జరిగిన మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఎన్నికల్లో ఇదే ఫార్ములాను బీజేపీ మరోసారి నమ్ముకున్నది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు లబ్ధి చేకూరేవిధంగా 'ఈస్టర్న్ రాజస్థాన్ కెనాల్' ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి ఎన్నికల బరిలో దిగింది. తత్ఫలితంగా బీజేపీ ఆయా రాష్ట్రాల్లో అధికారాన్ని చేజిక్కించుకున్నది.ఇదిలా ఉంటే.. 2024 జనవరి 4న విలేకరుల సమావేశంలో అసలు విషయం బయటపడింది. కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ 'దేశంలోని ఏ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడం' లేదని చెప్పినప్పుడు ఒక విలేకరి

ఎమ్మెల్యేలు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరిగెత్తించేందుకు తమ వంతు కృషిచేశారు. తత్ఫలితంగానే రాష్ట్రాన్ని పాలించమని తెలంగాణ ప్రజలు రెండోసారి కేసీఆర్ నాయకత్వానికి పట్టం కట్టారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అన్నిరంగాల్లో అగ్రపథంలో నిలబెట్టారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకోవడమే కేసీఆర్ నేతృత్వంలో జరిగిన రాష్ట్రాభివృద్ధికి నిదర్శనం. అయితే ఇప్పుడు ప్రాజెక్టులు-వాటి జాతీయ హోదా విషయమై చర్చిద్దాం.స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏండ్లలో దేశంలో ఇప్పటివరకు మంజూరైన జాతీయ ప్రాజెక్టులు 17. అందులో పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో రెండేసి జాతీయ ప్రాజెక్టులు, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, యూపీ, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, ఏపీ, అస్సోం, కర్ణాటక రాష్ట్రాల్లో ఒక్కో జాతీయ ప్రాజెక్టు మంజూరైంది. హిమాచల్/ ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ఒక ఉమ్మడి జాతీయ ప్రాజెక్టు మంజూరైంది. దేశంలో 28 రాష్ట్రాలుంటే 11 రాష్ట్రాల్లో మాత్రమే జాతీయ ప్రాజెక్టులున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ మొదలు అప్పటి కేంద్ర జలవనరుల శాఖమంత్రులు ఉమాభారతి, నితిన్ గడ్కరీ, గజేంద్ర షెకావత్ దాకా రాష్ట్రంలోని ఏదేని ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని చాలాసార్లు విన్నవించుకున్నాం. సాగునీటి పారుదల శాఖ అధికారులతో కలసి అనేకసార్లు లేఖలు రాశాం. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా మోదీకి ఎన్నోసార్లు విన్నవించుకున్నారు. అయినా మా విన్నపాలను కేంద్ర ప్రభుత్వం చెవికెక్కించుకోలేదు. ఒక్క తెలంగాణకే కాదు దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని ఏదేని ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని పోరాటం చేసిన ఘనత ఉద్యమ నాయకుడైన కేసీఆర్‌ది.2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం సాగునీటి రంగంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి పలు పథకాలను రూపొందించింది. పరాయి పాలనలో జరిగిన అన్యాయాన్ని సవరించడానికి అప్పటి ప్రభుత్వం తీవ్రంగా శ్రమించింది. కేసీఆర్ నేతృత్వంలో నాతో పాటు అప్పటి ఎంపీలందరం కలిసి కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు న్యాయంగా దక్కవలసిన వాటా కోసం పార్లమెంటులో పెద్ద ఎత్తున పోరాటం చేశాం. చాలాసార్లు పార్లమెంటును సాగకుండా చేసిన సందర్భాలున్నాయి.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం

కర్ణాటక ప్రాజెక్టుకు జాతీయహోదా కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. కర్ణాటక ప్రాజెక్టుకు ప్రకటించిన జాతీయ హోదాను వెనక్కితీసుకున్నామని ఆ సమావేశంలో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్%ౌా% సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల సమక్షంలో ప్రకటించడం విడ్డూరం. అయితే దీనివెనుక ఉన్న మతలబు ఏమంటే%ౌా% కర్ణాటకలో బీజేపీ ఓటమికి ప్రతీకారంగానే అక్కడి ప్రాజెక్టుకు జాతీయ హోదా రద్దు చేశారని స్పష్టమవుతున్నది.కాంగ్రెస్ నాయకులకు గానీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి గానీ నేను చెప్పొచ్చేదేమంటే%ౌా% తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేయడం ఇకనైనా ఆపండి. రాష్ట్రంలోని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించేదాన్క కాంగ్రెస్ నాయకులు పోరాడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నా. 2014లో నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విభజన చట్టాన్ని తీసుకువచ్చింది. నాడు గోదావరి నదిపై నిర్మితమవుతున్న పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే నిధులిస్తుందని చెప్పింది. అదే కాంగ్రెస్ ప్రభుత్వం నాడే ఆ ప్రాజెక్టు జాతీయ హోదాకు సంబంధించి చట్టబద్ధత కల్పించింది. అందుకే ఇప్పటికీ కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు నిధులు సమకూర్చుతున్నది. నిధులు సమకూర్చాలి కూడా. ఎందుకంటే పార్లమెంటు సాక్షిగా పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా లభించింది కాబట్టి. నాడే మన్మోహన్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా తెలంగాణలో కూడా కృష్ణా నదిపైన నిర్మించేటువంటి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా అంశానికి చట్టబద్ధత కల్పిస్తే బాగుండేది. కానీ యూపీఏ ప్రభుత్వం అలా చేయలేదు. ఆ నిర్ణయం తెలంగాణ ప్రజలకు శాపంగా మారింది. నాడు తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తే, రాష్ట్రంలో గెలిచిన నలుగురు బీజేపీ ఎంపీలు నేటికీ రాష్ట్ర ప్రజలను నిర్లక్ష్యం చేస్తూనే ఉన్నారు. వాళ్లు ఎంపీలుగా గెలిచి ఐదేండ్లు పూర్తికావస్తున్నా రాష్ట్రానికి నిధులు తీసుకురావడం పక్కనపెడితే కనీసం ఒక్క ప్రాజెక్టుకైనా జాతీయహోదా తీసుకురాలేకపోయారు. ఇప్పటికైనా కృష్ణా నదిపై నిర్మిస్తున్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నా.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





# విజయ్ సేతుపతి, కత్రినా కైఫ్ 'మేరీ క్రిస్మస్' తెలుగు ట్రైలర్ రిలీజ్

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి, బాలీవుడ్ నటి కత్రినా కైఫ్ కథనాయికగా జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'మేరీ క్రిస్మస్' బద్లాపూర్, అంధధూన్ సినిమాల ఫేమ్ శ్రీరామ్ రాఘవన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి తమిళంతో పాటు హిందీ ట్రైలర్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ తెలుగు ట్రైలర్ విడుదల చేశారు. ఈ ప్రపంచం మొదలు అయినప్పటి నుంచి మనం ఒక క్షణం కోసం ఎదురుచూస్తున్నాం. ఆ క్షణం ఎప్పుడైతే మనదాకా వస్తుందో అప్పుడు అర్థమవుతుంది. మన ఇనేండ్ల జీవితంలో ఎదురుచూస్తుంది ఆ క్షణం కోసమే అని బ్యాక్ గ్రౌండ్ వాయిస్‌తో ట్రైలర్ మొదలవుతుంది. ఈ ట్రైలర్ గమనిస్తే.. సినిమా మొత్తం క్రిస్మస్ పండుగ చుట్టూ తిరుగుతుండగా.. విజయ్, కత్రినా పాత్రలు ఇమాజినరీ లోకంలో మాట్లాడుతున్నట్లు, ఏదో దాస్తున్నట్లు సస్పెన్స్ థ్రిల్లర్‌గా సాగింది.



# ఆమెతో పోల్చితే ఆనందమే!

'నా సామిరంగ' చిత్రం తెలుగులో తనకు మంచి బ్రేక్‌నిస్తుందని చెప్పింది కన్నడ భామ ఆషిక రంగనాథ్. నాగార్జున కథానాయకుడిగా విజయ్ బిన్ని దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆషిక రంగనాథ్ మాట్లాడుతూ 'నాగార్జున వంటి అగ్ర హీరోతో తెరను పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ సినిమాలో నేను పల్లెటూరి అమ్మాయి వరాలు పాత్రలో కనిపిస్తా. తను స్వతంత్ర్య భావాలు కలిగిన అమ్మాయి. సాధారణంగా గ్రామీణ నేపథ్య సినిమాల్లోని కథానాయికలు సున్నిత వ్యక్తిత్వంతో కనిపిస్తారు. కానీ వరాలు అలాంటి అమ్మాయి కాదు. తను ఓ ధిక్కార స్వభావి.





# కొత్త రంగుల ప్రపంచం

క్రాంతి, శ్రీలు జంటగా నటిస్తున్న చిత్రం 'కొత్త రంగుల ప్రపంచం'. సీనియర్ నటుడు పృథ్వీరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 20న విడుదలకానుంది. సోమవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. దర్శకుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ 'ఇన్నాళ్లు నన్ను ఆర్టిస్టుగా ఆదరించారు. ఈ సినిమాతో దర్శకుడిగా మీ ముందుకు వస్తున్నా. పేరుకు తగ్గట్టుగానే అందమైన ప్రేమకథా చిత్రమిది. ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా మెప్పిస్తుంది. వినోదానికి పెద్దపీట వేశాం' అన్నారు. హృద్యమైన భావాలు కలబోసిన లవ్‌స్టోరీ ఇదని హీరో క్రాంతి చెప్పారు. ఈ చిత్రానికి కెమెరా: శివారెడ్డి, నిర్మాతలు: పద్మరేఖ, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, దర్శకత్వం: పృథ్వీరాజ్



# శ్రీకాకుళం కన్యాకుమారి

శ్రీచరణ్, గీత్‌సైని జంటగా నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'కన్యాకుమారి'. స్వీయ నిర్మాణ దర్శకత్వంలో దామోదర నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. ఈ సినిమా టీజర్‌ను అగ్ర హీరో విజయ్ దేవరకొండ విడుదల చేశారు. ఈ సినిమాలో శ్రీకాకుళం అమ్మాయి కన్యాకుమారి పాత్రలో కథానాయిక గీత్‌సైని కనిపించనుంది. డిగ్రీ చదివిన కన్యాకుమారి ఓ చీరల దుకాణంలో పనిచేస్తుంటుంది. అందంతో పాటు పొగరూ ఎక్కువే. అలాంటి అమ్మాయి ప్రేమలో పడితే ఏం జరిగిందన్నదే సినిమా కథాంశమదని, వినోదప్రధాన ప్రేమకథగా మెప్పిస్తుందని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: శివ గాజుల, హరిచరణ్ కె, సంగీతం: రవి నిడమర్తి, నిర్మాణ సంస్థ: రాడికల్ పిక్చర్స్, రచన–నిర్మాణం–దర్శకత్వం: దామోదర.



# పాట.. కథ చెప్పాలి!

సరళమైన భాషలో అర్థవంతమైన సాహిత్యంతో గీత రచన చేస్తూ తెలుగులో ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నారు పాటల రచయిత కృష్ణకాంత్. సమకాలీన తెలుగు చిత్రసీమలో మెలోడీ గీతాలకు ఆయన్ని కేరాఫ్ అడ్రస్‌గా చెబుతారు. నేడు కృష్ణకాంత్ జన్మదినం. ఈ సందర్భంగా ఆయన 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడుతూ.. "నేను కెరీర్‌లో ఎక్కువగా మెలోడీ గీతాలే రాశాను. అవే నాకు మంచి పేరు తెచ్చిపెట్టాయి. గత ఏడాది సలార్, విరూపాక్ష, హాయ్ నాన్న, కోట బొమ్మాళి, జైలర్, జవాన్, లియో, చిన్నా వంటి చిత్రాలకు రాసిన పాటలు మంచి సంతృప్తినిచ్చాయి.

## అయోధ్య' అక్షింతల వితరణ






**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

శ్రీరామ జన్మభూమి(అయోధ్య) అక్షింతల వితరణ కార్యక్రమం రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో బుధవారం నిర్వహించారు.రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు పిలుపు మేరకు గ్రామ భక్తులు,యువకుల ఆధ్వర్యంలో శ్రీరామ జన్మభూమి అక్షింతల వితరణ కార్యక్రమం గ్రామంలోని శ్రీ శివ రామాంజనేయ నిలయం హనుమాన్ దేవాలయంలో బేతోజు సత్యనారాయణ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ జన్మభూమి అక్షింతలను గడపగడపకూ తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబెర్ చల్లమల్ల గోవర్ధన్,రుద్ర గణేష్,దాసరి మల్లయ్య, ఆవుల సత్తయ్య, నోముల యాదగిరి,సుర్వి మల్లేష్, నోముల సుదర్శన్, శానగొండ్ల మల్లికార్జున్,ఆవుల సాయి కుమార్, చిప్పలపల్లి ఉపేందర్,ఏభూషి రవి, బేతోజు ఉదయ్, సుర్వి రమేష్ భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల డేటా, వివరాల నమోదు ప్రక్రియ తనిఖీ

### యాసంగి (సీఎంఆర్) బియ్యం లక్ష్యం గడువు లోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ హెచ్.శివలింగయ్య




**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం నాడు, జనగామ జిల్లా, రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్, పీఎంఆర్ రైస్ మిల్, రికార్డుల తనిఖీ చేసి సీఎంఆర్ లక్ష్యాలను గడువు లోగా పూర్తి చేయాలని మిల్లర్లను ఆదేశించారు.అనంతరం రఘునాథపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సందర్భంగా స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ కంప్యూటరీకరణను తనిఖీ చేశారు. దరఖాస్తు చేసుకున్న వివరాల నమోదు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, డీసీఎస్ఓ రోజా రాణి, విజయ డైరీ స్పెషల్ ఆఫీసర్ ధనరాజ్, డి టి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల డేటా, వివరాల నమోదు ప్రక్రియ తనిఖీ

### యాసంగి (సీఎంఆర్) బియ్యం లక్ష్యం గడువు లోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ హెచ్.శివలింగయ్య

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



బుధవారం నాడు, జనగామ జిల్లా, రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్, పీఎంఆర్ రైస్ మిల్, రికార్డుల తనిఖీ చేసి సీఎంఆర్ లక్ష్యాలను గడువు లోగా పూర్తి చేయాలని మిల్లర్లను ఆదేశించారు.అనంతరం రఘునాథపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సందర్భంగా స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ కంప్యూటరీకరణను తనిఖీ చేశారు. దరఖాస్తు చేసుకున్న వివరాల నమోదు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, డీసీఎస్ఓ రోజా రాణి, విజయ డైరీ స్పెషల్ ఆఫీసర్ ధనరాజ్, డి టి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆశీర్వాదంతో జనగామ ఎమ్మెల్యేగా గెలిచాను..!

### నియోజకవర్గ అభివృద్ధి కోసమే పనిచేస్తా..!!

### కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భయపడవద్దు...!!!

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి....







**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం. ప్రజల ఆశీర్వాద బలంతోనే ఎమ్మెల్యేగా గెలిచాను. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా... కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవరు భయపడరు.... బిబచ్చన్నపేట మండలం బిఆర్ఎస్ పార్టీ కృతజ్ఞత సభలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా... బుధవారం రోజు జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండల కేంద్రంలోని శీనిధి ఫంక్షన్ హాల్ లో బచ్చన్నపేట మండల భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ముఖ్య అతిథిగా హాజరైన జనగామ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ లో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడు పార్టీ కోసం పని కష్ట పడి పని చేశారు, ఏ ఒక్కరూ కూడా పార్టీ వదిలి పోత అని అనలేదు,అందరూ కలిసి పని చేశారు26 గ్రామాలలో దాదాపు మెజారిటీ ఇచ్చారు,అన్ని మండల కంటే చేర్యాల రూరల్ తరువాత ఎక్కువ మెజారిటీ ఇచ్చినది బచ్చన్ పెట్ మండలందీనికి కారణం మన కార్యకర్తలు కాబట్టి మీరందరికి పాదాభివందనం చేస్తున్న,ప్రచారంలో భాగంగా మనం కొన్ని పతకాలు అమలు చేస్తాం అని హామీ చెప్పాం కానీ మన ప్రభుత్వం రాలేదు ఐనా కూడా మనం ఈ ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి, సాధించుకుంటాము కానీ ఈ ప్రభుత్వం గృహ లక్ష్మి పథకం తీసివేశారు. ఈ ప్రభుత్వం ఇంటెలిజెన్స్ వాళ్ళని పంపించటం ,విజిలెన్స్ వాళ్ళని పంపి ఇబ్బంది పెట్టడం జరుగుతుంది.ఉచిత బస్సు పథకం గురించి కనీసం మనల్ని పిలవలేదు కనీసం ప్రోటోకాల్ కూడా పాటించలేదు.మద్దూరు ఎంపీపీ మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పెట్టినారు, నిన్న రాత్రి పూట. కాంగ్రెస్ పార్టీ వారు భయపెట్టి కొందరిని పార్టీ లోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు ఐనా కూడా ఎవ్వరో ఒక్కరూ భయపడి పోవచ్చు కానీ 2001 నుండి ఉద్యమంలో ఉన్న నాయకులు కార్యకర్తలు వారి ఉడత ఉపులకి ఎవ్వరూ కూడా భయపడరు.కెసిఆర్ ఎవ్వరినీ కలవటం లేదు దుష్ప్రచారం చేశారు చేపిందే చెప్పి ప్రజలని నమ్మించారు. అదేవిధంగా యువకులను ఉద్యోగాలు ఇవ్వటం లేదు అని ప్రచారం చేశారు . మీరు మీ యొక్క గ్రామాలలో మనం అందరం కలిసి ఐక్యంగా ఉండాలి, బచ్చన్నపేట మండలం లో కూడా అద్భుత మైన నాయకులు ఉన్నారు7500కోట్లు రైతు బంధు ఇంకా ఎందుకు ఇవ్వటం లేదుఅబతపు ప్రచారాలతో అధికారంలోకి వచ్చారు. అదే పథకాల నీ అమలు చెయ్యాలి చెయ్యకపోతే కొంచెం టైం ఇచ్చి పోరాటం చెయ్యాలిమీకు ఎన్ని అవసరాలు ఉన్న నన్ను సంప్రదించిస్తే ,మీకు అండగా ఉంటా నీలిమ హాస్పిటల్ లో బచ్చన్నపేట మండలం నుండి 132 మందికి ఉచిత వైద్యం అందించాను.ఎవ్వరైనా మిమ్మలిని ఇబ్బందులు పెట్టితే నేను అధికారులతో మాట్లాడుతూ అవసరమైతే నేను పోలీస్ స్టేషన్ కీ వస్తాను అని , కొందరు నా పై 2014,2021 ఎన్నికలో నేను ఎమ్మెల్సీగా పోటీ చేసినప్పుడు కూడా నా పై భూ కబ్జా చేశారు అని ఆరోపణలు చేశారు.మళ్ళీ ఇప్పుడు బ్లాక్ మెయిల్ చేస్తూ ,ప్రజలని ఇబ్బంది పెడుతున్నారు.నేను ఎక్కడ కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారం చెయ్యలేదు. ఏవ్వరోవరోనో అనురాగ్ యూనివర్సిటీ కి తీసుకువచ్చి భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారు. నేను అనురాగ్ యూనివ్సిటీ డాక్యుమెంట్స్ మొత్తం బయట పెడుత .మీరు ఎన్నుకున్న ఎమ్మెల్యే గ జనగాం లో ఎక్కడ కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారం చెయ్యను అని, కొంటె జనగాం లో ఇల్లు కొంట అంతే... నేను గెలిచిన తర్వాత రోజు నుండే నేను పార్టీ మరుతనని దుష్ప్రచరం చేస్తున్నారు. కానీ నేను నాకు ప్రతెక్ష రాజకీయా లోకి తీసుకువచ్చింది ఆనాటి టిఆర్ఎస్ ఈనాటి బి ఆర్ ఎస్ మాత్రమే కాబట్టి నేను కచ్చితంగా పార్టీ లోనే ఉంటా అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు ఇరి రమణారెడ్డి,చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేశం,కో-ఆపరేటివ్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, రైతుబంధు మండలమాజీ అధ్యక్షులు చల్లా శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్,మండల వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి,స్థానిక సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు మద్దికుంట రాధ,మండల మైనార్టీ అధ్యక్షులు ఎండి అజీమ్, పట్టణ అధ్యక్షులు గంధముల నరేందర్, బి ఆర్ ఎస్ నాయకులుగుర్రపు బాలరాజు, ఎండి ఫెరోజ్, వేముల లక్ష్మణ్ గౌడ్, తాటికొండ ఆంజనేయులు, బొద్దు కిష్టయ్య, కోనేటి స్వామి,కొండి వెంకట్ రెడ్డి,ఈదులకంటి ప్రతాపరెడ్డి, బొమ్మన ఆంజనేయులు , వేముల సాగర్ గౌడ్, సిరుపాటి అరుణ్ (ఐలయ్య), పొడిగం గోవర్ధన్ రెడ్డి, చిక్కుడు రవి, నర్రా భాస్కర్ రెడ్డి,జూకంటి కిష్టయ్య,కోడూరి శివకుమార్ గౌడ్, బచ్చన్నపేట మండల ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి కాలనీలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు...

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



కెపిహెచ్బి కాలనీ డివిజన్ పరిధిలోని ఫోర్త్ ఫేస్ లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం ముగ్గుల పోటీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాతూరి గోపి సీనియర్ నాయకులు సాయిబాబా చౌదరి, కుకట్పల్లి నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ సాయి శ్రీనివాస్, డివిజన్ జనరల్ సెక్రటరీ రాజేష్ రాయ్, విచ్చేసి పోటీదారులందరికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం అభినందమీయమని పేర్కొన్నారు. స్థానిక మహిళలు వివిధ రకాలైన రంగులతో అందమైన ముగ్గులు వేసి స్థానికులను ఆహ్లాద పరిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రామయ్య. కిషోర్. కన్నలత. భవాని. రమాదేవి. భారతి. కాంతమ్మ. మనీ. లక్ష్మి. మల్లికాంబ.తదితరులు పాల్గొన్నారు.

# ఫూట్ పాత్‌లపై ఆక్రమణల తొలగింపు....

### జీ డబ్ల్యు ఎం సి ఆధ్వర్యం లో వివిధ విభాగాల సమన్వయం తో హన్మకొండ లో ప్రత్యేక డ్రైవ్....

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హన్మకొండ నక్కలగుట్ట లోని కాళోజీ జంక్షన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు బల్దియా ఆధ్వర్యం లో బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశానుసారం ట్రాఫిక్, లా %ద% ఆర్డర్,పట్టణ ప్రణాళిక , శానిటేషన్ విభాగాల సంయుక్తంగా రోడ్డకిరువైపుల ఉన్న ఆక్రమణల తొలగింపు కార్యక్రమం బుధవారం చేపట్టడం జరిగింది. ఆక్రమణల తొలగింపు కార్యక్రమం లో భాగం గా బాట సారుల సౌకర్యార్థం ఫూట్ పాత్ లను ఆక్రమించుకొని ఏర్పాటు చేసుకొన్న నిర్మాణాలైన హెూర్డింగ్స్, స్టేయిర్ కేస్ లు,ఫ్లెక్సీ లు, బోర్డులు, స్టాండ్లు, నామఫలకాలు,డబ్బాలను తొలగించడం జరిగిందని, అన్యాయంగా రహదారిని ఆక్రమించుకొని ట్రాఫిక్, బాటాసారులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భం గా అధికారులు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఏ సి పి ఖలీల్,ట్రాఫిక్ ఏ సి పి బోజ రాజు,సి ఐ షుకూర్ తో పాటు డి ఆర్ ఎఫ్ ,పట్టణ ప్రణాళిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## చిట్యాల వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**అక్షిత, చిట్యాల**

చిట్యాల మండలం వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ల నూతన కార్యవర్గంను బుధవారం ఎన్నుకున్నారు. వాసవి లెజెండ్ క్లబ్ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ప్రొద్దుటూరు శ్రీనివాస్, మేడిశెట్టి ఉమాశంకర్, కోశాధికారిగా ఇమ్మడి వెంకటేశ్వర్లు, వనిత క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా వనమా హైమావతి, వనమా మౌనిక, కోశాధికారిగా పోలా సరిత లను ఎన్నుకున్నారు. ఈ మేరకు వారికి వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ విరెల్లి సతీష్, జోన్ చైర్మన్ గుండా శ్రీధర్ లు నూతన బాధ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కనకదుర్గ దేవాలయ చైర్మన్ శీలా సత్యనారా యణ, వాసవీ క్లబ్ మాజీ ఆర్సి బుస్సా శ్రీనివాస్ పాల్గొన్నారు..

## భక్త రామధాసు సర్వీస్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి భక్త రామధాసు సర్వీస్ సొసైటీ క్యాలెండర్ 2024 ను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యలయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.అనంతరం క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి చే ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్ కార్యధర్శి యలమద్దీ లెనిన్ కోశాధికారి లింగస్వామి పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం, 11 జనవరి 2024
పేజీలు : 8

## సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం




వార్త 7లో

# క్షేత్రస్థాయిలో నిర్దిష్ట కార్యాచరణతో లక్ష్యం పూర్తి చేయాలి

**డిఆర్ డిఏ అమలు తీరుపై చర్చ**
**కలెక్టర్ హరి చందన దాసరి**



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

జిల్లా గ్రామీణాభి వృద్ధి సంస్థ ద్వారా అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం,స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంక్ లింకేజి, స్త్రీ నిధి ఇతర కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో నిర్దిష్ట కార్యాచరణతో పకడ్బందీగా అమలు చేసి ఆయా కార్యక్రమాల లక్ష్యం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డి.ఆర్.డి. ఏ.ద్వారా అమలు చేస్తున్న ఆయా కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొన్ని మండలాలలో అభివృద్ధి పనులు వెనుకబడి ఉన్నాయని, అందుకు గల కారణాలను ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. మహాత్మా గాంధీ జాతీయ...మిగతా 2లో



## మిర్చి రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలి

**-అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

మిర్చి రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి మిర్చి కొనుగోళ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మిర్చి ధర తగ్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు సరియైన తేమ నాణ్యమైన మిర్చిని అమ్మకానికి తెచ్చి మంచి ధర పొందాలన్నారు. జిల్లాలో 2023-24 సంవత్సరంలో ఉద్యానవన శాఖ అంచనా ప్రకారం రైతులు 92,274 ఎకరాల్లో మిర్చి సాగుచేసినట్లు 23,06,860 క్వింటాళ్ల మిర్చి దిగుబడి రానున్నట్లు ఆయన అన్నారు. ఇంతవరకు మార్కెట్ కమిటీల ద్వారా 66,840 క్వింటాళ్ల మిర్చి కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు.నాణ్యమైన మిర్చి తెచ్చే విధంగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ సందర్భంగా పిడి ఎంఐపి రమణ జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి బజారు అధికారులు తదితరులు ఉన్నారు.



## నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలకు పూర్తి బాధ్యతలు....

వార్త 8లో



## జీవిత బీమా సంస్థ ఉద్యోగుల ఒక గంట సమ్మె

వార్త 8లో

## పచ్చదనం పటిష్టవంతంగా చేపట్టాలి

**అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంచే కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలని అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. హరితహారంపై ఇప్పటి దాకా జరిగిన పురోగతి, రానున్న సీజన్ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సచివాలయంలో మంత్రి సమక్షించారు. అటవీ, గ్రామీణ అభివృద్ధి, మునిసిపల్, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి, హార్టీకల్చర్, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.అటవీ ...మిగతా 2లో

## "మహాలక్ష్మి' కి ఆర్టీసి సేవలు భేష్



వార్త 2లో



## ఐలోని మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్

వార్త 7లో

# పచ్చదనం పటిష్టవంతంగా చేపట్టాలి



(మొదటి పేజీ తరువాయి)

రక్షణ, పచ్చదనం పెంపు నిరంతరాయ ప్రక్రియ అని మంత్రి తెలిపారు. లక్షిత 33 శాతం పచ్చదనం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు.మొక్కలు నాటడం, నర్సరీలు, అటవీ సంబంధిత కార్యక్రమాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంతవరకు తగ్గించాలని మంత్రి సూచించారు. ప్రజలకు ఇంటి అవసరాలకు ఉపయోగపరమైన, అలాగే కనీస ఆదాయాన్నిచ్చే మొక్కలు పెంచేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తెలంగాణ ప్రాంతానికి చెందినటువంటి పూలు పండ్ల జాతుల మొక్కల పంపిణీ తో పాటు, స్వచ్ఛందంగా పెంచేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తమ ఆవరణలో చెట్లు నాటుకున్న వాళ్లకు కనీస ఆదాయం వచ్చేలా ప్రోత్సహించాలని తెలిపారు. అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. చింత, సీతాఫల్, ఉసిరి, జామ, నిమ్మ, సపోటా, మునగ, కరివేపాకు లాంటి మొక్కలను పంపిణీ చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి కోరారు. హరితహారం కార్యక్రమం పారదర్శకంగా పూర్తి జవాబుదా రీతనంతో ఉండాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవన్నారు. గతంలో జరిగిన తప్పులను సవరించుకోవాలని తెలిపారు.ఎప్పటికప్పుడు నాటుతున్న మొక్కలు వాటి ఎదుగుదల, అలాగే చనిపోయిన మొక్కలను మార్చే విధానం అన్ని కూడా వీలైనంత త్వరగా ఆన్ లైన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.సమీక్షా సమావేశంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పిసిసిఎఫ్ ఆర్.ఎం. డొబ్రియాల్, సుభద్ర, కమిషనర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో నిర్దిష్ట కార్యాచరణతో లక్ష్యం పూర్తి చేయాలి



(మొదటి పేజీ తరువాయి)

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీల హాజరు శాతం పెరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.నాంపల్లి మండలంలో సరాసరి కూలీలకు అతి తక్కువ వేతనం కు గల కారణాలు తెలుసుకుని పనులు గుర్తించి కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని ఏ.పి.డి.ని ఆదేశించారు.మిర్యాలగూడ మండలంలో సరాసరి లేబర్ టర్నౌట్ తక్కువగా ఉందని మెరుగు పరచాలని కోరారు. మొబైల్ ద్వారాహాజరు శాతం గురించి దాని ఫలితాల గురించి అడిగి తెలుసుకున్నారు.మండలం,గ్రామాల వారీగా చేయవలసిన పనులను గుర్తించి లేబర్ ట ర్నౌట్ పెంచాలని ఆదేశించారు.గ్రామాల వారీగా ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు, అవసరం అయితే మేట్స్ లలో చదువుకున్న మొబైల్ వాడకంలో పరిజ్ఞానం ఉన్న వారి చేత మొబైల్ యాప్ లో హాజరు వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన నర్సరీలు వాటి వివరాలను అధికారులు ఆమెకు వివరించారు. అంతేగాక తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, సంపద వనాలు, సీఎం గిరి వికాసం, బడ్జెట్ తో పాటు బ్యాంకు లింకేజీ వివరాలు, శిక్షణ కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంత ప్రజలు బాగుపడేలా జీవనోపాదులు కల్పించాలని ఆమె తెలిపారు. గ్రామాల వారిగా, మండలాల వారీగా ప్రజలకు ఎందులో ఉపాధి అవకాశాలు మెరుగుగా ఉన్నాయో క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆ విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. వ్యవసాయ ఇతర శాఖల భాగస్వామ్యం చేసుకొని ఆయా అధికారులతో సంప్రదింపులు చేయాలన్నారు.స్త్రీ నిధి ద్వారా రుణాల మంజూరులో ఆశించిన ప్రగతి లేదని లక్ష్యం మేర రుణాలు మంజూరు చేసి ప్రగతి మెరుగు పరచాలని ఆమె ఆదేశించారు.స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజీ సమీక్షించి, ఎన్.పి. ఏ ఎక్కువగా వుందని,రెండు శాతం లోగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో లబ్ధిదారులకు 9 రకాల పెన్షన్లు అందిస్తున్నామని అందులో ఆసరా వృద్ధాప్య, వికలాంగ, వితంతు, మొదలగు పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపేరు. కొత్తగా ఆసరా పెన్షన్ ల కోసం వచ్చిన దరఖాస్తులు డేటా క్రోడీకరించి సిద్ధం చేయాలని సూచించారు. యువతకు ఇంగ్లీషు, కంప్యూటర్ ట్రైనింగ్ శిక్షణ ఏర్పాట్లను గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎక్కువగా సదరం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని తెలుపగా, కలెక్టర్ వెంటనే స్పందించి ఫిబ్రవరి మాసం మొదటి వారంలో ప్రత్యేక క్యాంపుల నిర్వహణ కోసం తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. జిల్లాలోని ఆర్థోపెడిక్ డాక్టర్లకు తగు ఆదేశాలు జారీ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డి.అర్.డి. ఓ కాళిందిని, పాల్గొన్నారు.

# "మహాలక్ష్మి' కి ఆర్టీసి సేవలు భేష్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని ఆర్టీసి సిబ్బంది మరింత విజయవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. మిర్యాలగూడ ఆర్టీసి డిపోలో తెలంగాణ రాష్ట్రం రోడ్డు రవాణా సంస్థ వారు వనభోజన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో బిఎల్ఆర్ మాట్లాడుతూ మహాలక్ష్మి మహిళల ఉచిత బస్సు కార్యక్రమం విజయవంతం కావడానికి ఆర్టీసి కార్మికుల కృషి ఎంతో ఉందని ప్రతిఒక్కరికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలన్నారు. ఆర్టీసిలో ఇలాంటి వనభోజన కార్యక్రమాలు



నిర్వహించడం వలన ఉద్యోగులలో మరింత ఉత్సాహం పెరగడంతో పాటు కార్మికుల మధ్య బంధం మరింత బలపడుతుందని అన్నారు. అలాగే అందరి కృషితో మిర్యాలగూడ డిపో రాష్ట్రంలోనే ఉత్తమ డిపోగా పేరు ప్రఖ్యాతులు పొందాలని, తన వంతు సహాయ సహకారం ఎల్లపుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్టిసి ఉద్యోగులు, కార్మికులు , కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# హరిచందన దాసరిని కలిసిన చొల్లేటి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన హరిచందన దాసరిని విశ్రాంత ఐ.ఏ.ఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య ప్రస్థానం పుస్తకాన్ని, 365 డేస్ ఆఫ్ రిటైర్డ్ లైఫ్ పుస్తకాన్ని కలెక్టర్ కు ఆయన అందజేశారు.జిల్లా అభివృద్ధి కి తన వంతుగా సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.



# గడ్డిపల్లి ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్ల కొరకు దరఖాస్తులు ప్రారంభం

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

2024-2025 విద్యా సంవత్సరానికి గాను గడ్డిపల్లి మోడల్ స్కూల్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు అడ్మిషన్ కొరకు దరఖాస్తుల స్వీకరణ 12/ 1/2024 నుండి ప్రారంభమౌతుందని తెలిపారు.ఈ రోజు ప్రకటన వివరించిన వివరాల ప్రకారం 2024-25 విద్యా సంవత్సరం దరఖాస్తు కై %వశ్రీుఅస్త్రుఅుఎం. జస్త్రస్త్ర. +శీజ. ఱఅ% అనే వెబ్సైట్ ద్వారా అప్లై చేసుకోగలరు. ఇతర వివరాలకు పాఠశాలలో గాని క్రింది ఫోన్ నెంబర్లను గాని సంప్రదించగలరని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఐతరాజు సుధాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వివరాలకు 9666665733, 9618066984 ల లో సంప్రదించాలని తెలియపరిచారు.



# ప్రభుత్వ బాలికల కళాశాలలో బట్టల పంపిణీ...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో జనగామ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త గుజ్జ మధు సంక్రాంతి పండుగ పురస్కరించుకొని, ప్రభుత్వ కళాశాలలో చదివే 300 మంది విద్యార్థిని లకు ఉచితంగా బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మంజుల గుజ్జ సంపత్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు వెంకటేశ్వర్లు, శ్రీధర్,కళాశాల సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ఫ్రెండ్లీ ఇండస్ట్రీ పాలసీ

**పరిశ్రమల రంగంలోనూ మార్పులు వస్తాయి**

**పరిశ్రమలకు మళ్లీ నూతనోత్తేజం**

**అందరి సలహాలు స్వీకరిస్తాము**

**ఎంఎస్ఎంఈలకు తోడ్పాటు అందిస్తాంలి**

**గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసింది**

**పారిశ్రామికవేత్తలతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖాముఖి**




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రజలు మార్పు కోరుకున్నారని, ఆ మేరకు మార్పు తీసుకొచ్చి చూపిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. త్వరలో కొత్త పారిశ్రామిక పాలసీని తీసుకొస్తామని వెల్లడించారు. అందరి సలహాలు సూచనలు స్వీకరిస్తామని ప్రకటించారు. బుధవారం నాడు ఇక్కడ ఎఫ్టీసీసీఐ, ఫిక్కి, సీఏఏ, ఎఫ్టీఎస్ఏసీ, డిక్కి సంస్థల ప్రతినిధులు, ఇతర ప్రముఖ వ్యక్తులతో శ్రీధర్ బాబు ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రజలు మార్పు కోరారని, మార్పు తీసుకొచ్చి చూపిస్తామని, పరిశ్రమ రంగంలోనూ మార్పు వస్తుందని తెలిపారు. స్వతంత్రం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక విధానపరమైన మార్పులు తీసుకొచ్చాయని, కాంగ్రెస్ హయాంలో అనేక పరిశ్రమలు ఏర్పడడమే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను కూడా ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచిందని వివరించారు. బీహెచ్ఈఎల్, డీఆర్డీఎల్, డీఎల్ఆర్ఐ, మిథాని వంటి సంస్థలను స్థాపించి లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించిందని పేర్కొన్నారు. తాము 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తామని ఎన్నికల మెనిఫెస్టోలో పేర్కొన్నామని, ఆ మేరకు హామీని అమలు చేస్తామని స్పష్టం చేశారు. అయినప్పటికీ పారిశ్రామిక రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తూ మరిన్ని లక్షల మందికి ఉద్యోగాలు లభించేలా కృషి చేస్తామని, అందుకు పారిశ్రామిక వర్గాలు చొరువ తీసుకోవాలని కోరారు. యువ పారిశ్రామికవేత్తలని తయారు చేసే దిశగా ముందుకెళ్తామని, ప్లాన్ 2050 గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. రాష్ట్రానికి, యువతకు మేలు చేయబోయే ప్రయత్నాలు అన్నీ చేస్తామని, మనసు ఉంటే మార్గం ఉంటుందని, 100 శాతం అన్ని అమలు చేసి చూపిస్తామన్నారు. ఆరు గ్యారంటీ లు సైతం అమలు చేసి చూపిస్తామని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా చేసిందని విమర్శించారు. తమకు రాజకీయం చేయడం అలవాటు లేదని, రాష్ట్రాన్ని ఎలా బాగు చెయ్యాలన్న ఆలోచన, తపనతో ప్రతి క్షణం పని చేస్తున్నామని స్పష్టం చేశారు. 1991 లో ఈ దేశం అప్పటి ప్రధాని పీవీ నరసింహా రావు నేతృత్వంలో కీలక మలుపు తిరిగిందని, పీవీ ప్రధానిగా, మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా విప్లవాత్మమైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా వాళ్లు దేశాన్ని ముందుకు తీసుకువచ్చారని కొనియాడారు. పారిశ్రామికంగా హైదరాబాద్ ఈ ప్రపంచానికి కోవిడ్ వాక్సిన్ ఇచ్చేలా అభివృద్ధి చెందిందని, బయటి దేశాలు ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు సైతం హైదరాబాద్ ను ఫార్మా ఇండస్ట్రీ హబ్ గా గుర్తిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ లో మిస్సైల్ తయారై .. ఇజ్రాయిల్ కి ఎగుమతి అవుతోందంటే పారిశ్రామిక రంగం ఎంత అభివృద్ధి చెందింది తెలిసిపోతుందని అభిప్రాయపడ్డారు. అదాని కంపెనీ వ్యవహారంలో కొంతమంది కావాలని కాంగ్రెస్ ని టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాల పారిశ్రామిక వేత్తలకు అవకాశం రావాలన్నది కాంగ్రెస్ పార్టీ ఉద్దేశమని, తమ నాయకుడు రాహుల్ గాంధీ ఆదానీని వ్యతిరేకించారు కానీ అభివృద్ధిని కాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అదానీ పెట్టుబడులు ఉన్నాయని, వాళ్ళతో పాటు అనేక కంపెనీలు ఉన్నాయని, రాష్ట్ర అభివృద్ధిపైనే తమ ఆలోచన ఉంటుంది కానీ వేరే కాదని అన్నారు. కరోనా వల్ల ఎంఎస్ఎంఈ పరిశ్రమలు చాలా ఇబ్బందిపడ్డాయని, కానీ అప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాయం అందించలేకపోయాయని విమర్శించారు. తమ ప్రభుత్వం అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత చిన్న మధ్య తరగతి పరిశ్రమలకు మంచి తోడ్పాటు అందించేలా ముందుకు వెళ్తుందని భరోసా ఇచ్చారు. పారిశ్రామిక కారిడార్ విషయంలోనూ సలహాలు, సూచనలు స్వీకరిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. చైనాకు మించి మనం కూడా అన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేసుకోవచ్చిన అభిప్రాయపడ్డారు. పరిశ్రమలకు మళ్లీ నూతనోత్తేజాన్ని తీసుకురాబోతున్నా మని ప్రకటించారు. అర్బన్ క్లస్టర్ .. రీజనల్ క్లస్టర్ .. సెమీ అర్బన్ క్లస్టర్ .. ఇలా మూడు పద్ధతుల్లో పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించబోతున్నామని వివరించారు. డ్రైపోర్ట్ విషయంలో కూడా త్వరలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. నల్గొండతో పాటు కనెక్ట్ టూ ఓల్డ్ ముంబై హైవే ప్రాంతాలను పరిశీలిస్తున్నామని వెల్లడించారు.




# రక్తదానం మహాదానం

**ఓ నెగెటివ్ దాత**

**బిఎల్ఆర్ తనయుడు ఈశ్వర గణేష్**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో గర్భిణీ చెల్లా తిరుపతమ్మకు అత్యవసరంగా అత్యంత అరుదైన ఓ- నెగిటివ్ రక్తం అవసరం ఉండడంతో విషయం తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్ తనయుడు బత్తుల ఈశ్వర్ గణేష్ కుమార్ రెడ్డి ముందుకు వచ్చి ఓ-నెగిటివ్ రక్త దానం చేశారు. ఓ నెగెటివ్ దొరకడం కష్టమని కొంత మంది ఓ నెగెటివ్ రక్తం వారుంటారు. ఓ నెగెటివ్ రక్త దాతగా ఈశ్వర్ ముందుకు రావడం అభినందనీయం అని పలువురు పేర్కొంటున్నారు.

# సత్తెమ్మ మృతి పట్ల డీసీసీ అధ్యక్షులు చెవిటి సంతాపం....



**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి......**

డేగవత్ రవి రాథోడ్ మాతృమూర్తి డేగవత్ సత్తెమ్మ అకాల మరణం పట్ల డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ సంతాపం తెలిపారు.సత్తెమ్మ మృతవార్త తెలుసుకున్న ఆయన బుధవారం మండల కేంద్రంలోని ఆమె నివాసానికి వెళ్లి సత్తెమ్మ భౌతిక ఖాయంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుమారులైన రమేష్ రాథోడ్,రవి రాథోడ్ లతో పాటు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఆమె మృతి పట్ల వెంకన్న యాదవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగఢ అనురాధ,పార్టీ సీనియర్ నాయకులు గుడిపాటి నర్సయ్య, డా.లలితా సిస్టర్,అరుణ్ కుమార్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు,ఉద్యోగులు, బంధువులు సంతాపం తెలిపారు.

# పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన శివకుమార్ గౌడ్ ... !!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం శ్రీ నిధి ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మన ప్రియతమ నాయకుడు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన కొన్నే గ్రామానికి చెందిన మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ కోడూరి శివకుమార్ గౌడ్...ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పరపు సిద్ధారెడ్డి,వేముల విద్యాసాగర్, వేముల లక్ష్మణ్ గౌడ్, తాటికొండ ఆంజనేయులు,యాట రామచంద్రం, తేలు శ్రీనివాస్, ఉమ్మెత్తల బాల్రెడ్డి, అంబాల క్రాంతి కుమార్, శ్రీనివాస్,మేకల స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల భవనాలను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర రెవిన్యూ హౌజింగ్ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలం మల్లెమడుగు ఏదులాపురం కొండాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల భవనాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలకు చేరువలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి గ్రామాల్లో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజాపాలన కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు ఇచ్చామని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీ లు అమలుచేసామని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అధికారులు ప్రజల దగ్గరకు వచ్చి వారి కష్టాలు తెలుసుకున్నారన్నారు. హామీల అమలుకు కార్యాచరణకు అధికార యంత్రాంగం ప్రజల గుమ్మం వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరించారన్నారు. దరఖాస్తుల్లో ఇచ్చిన ప్రజల కోరికలను పేదవారిలో అతి పేదవారి నుంచి మొదలుకుని అర్హులైన వారందరికీ అందిస్తామని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను చూపి, ఇచ్చిన హామీల నుండి తప్పించుకునే ప్రభుత్వం కాదు ఇందిరమ్మ ప్రభుత్వమని తెలిపారు. ఎన్ని అవాంతరాలు కష్టాలు ఎదురైన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు తీర్చడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో 56 ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలకు నూతన భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో భవనానికి రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టామన్నారు. పేద ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్ మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత వాణిశ్రీ ఖమ్మం ఆర్డీవో జి. గణేష్ ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి వైద్యాధికారులు డా. సైదులు డా. శ్రీదేవి అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిజే క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఎంపిజే 2024 క్యాలెండర్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసీం కార్యధర్శి సతీష్ ట్రెజరరీ హకీం జాఫర్ పాషా తదితురులు పాల్గోన్నారు.

# సంక్రాంతి పండుగకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.... తగిన సూచనలు పాటించాలి.

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



గరిడేపల్లి మండలంలో సంక్రాంతికి ఊరికి వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని గరిడేపల్లి ఎస్ఐ పి.వెంకటరెడ్డి తెలిపారు. ఈరోజు ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సంక్రాంతికి ఊరెళ్తున్నారా పోలీసుల సూచనలివి. పండుగొచ్చిందంటే చాలు పట్టణాల్లోని ప్రజలంతా సొంతూళ్లకు వెళ్తుంటారు. దీంతో తాళం వేసిన ఇళ్లే టార్గెట్గా దొంగలు చోరీ లకు పాల్పడుతుంటారు. ఈక్రమంలో సంక్రాంతికి ఊరెళ్తున్న వారికి పోలీసులు పలు సూచనలు చేశారు. విలువైన వస్తువులు, డబ్బులను ఇంట్లో ఉంచకుండా లాకర్లలో భద్రపరచాలని కోరారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఊరెళ్తున్నట్లు తెలియనియ్యకండి . ఊరెళ్లే ముందు పోలీస్ స్టేషన్లలో ఇంటి నెంబరు స్ట్రీట్ పేరు తో సహా సమాచారం ఇవ్వడం బెటర్ అని తెలిపారు. అదేవిధంగా ప్రయాణంలో కూడా రద్దీగా ఉన్న ప్రదేశంలో జేబు దొంగలు ఉండే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా మహిళలు చైన్ స్నాచర్స్ కు చిక్కకుండా జాగ్రత్త వహించాలని సుచించారు.

# కొమ్ము లక్ష్మి భౌతిగానికి పూలమాల వేసి నివాళులర్పించిన కొమ్మూరి



చేర్యాల,జనవరి 10 అక్షిత ప్రతినిధి: చేర్యాల పట్టణ మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ నాయకుడు కొమ్ము నర్సింగ రావు తల్లి కొమ్ము లక్ష్మి (78) బుధవారం గుండెపోటుతో మృతి చెందగా, ఆమె మృతదేహం పై పూలమాలవేసి నివాళు లర్పించిన జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి. ఈ సందర్భంగా కొమ్ము నరసింగరావును పరామర్శించిన వారిలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, కొమురవెల్లి దేవస్థానం కమిటీ డైరెక్టర్లు, మరియు సిపిఐ సిపిఎం బిఆర్ఎస్ బిజెపి ఎమ్మార్పీఎస్ తదితర పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# కృత్రిమ మేధ సాంకేతికతను వినియోగించుకొండి:

## బల్దియా కమిషనర్, కూడా వైస్ చైర్మన్ షేక్ రిజ్వాన్ భాషా

**వరంగల్ , అక్షిత బ్యూరో:**

కృత్తిమ మేధ (ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్) సాంకేతికతను వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్,కూడా వైస్ చైర్మన్ షేక్ రిజ్వాన్ భాషా అభిప్రాయపడ్డారు. బుధవారం కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయం లోని మినీ సమావేశం మందిరంలో సుస్థిర నగరాల్లో " సెంట్రల్ ఆఫ్ ఎక్స లెన్స్ ఇన్ ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్" వినియోగం, అమలు పై కుడా,ఎన్ఐటి ప్రొఫెసర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో వైస్ చైర్మన్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్ ఐ టి వరంగల్ వారు బల్దియా ను కన్సొడియం (ఒకే రకమైన సమాచార బదిలీ) భాగస్వామి గా చేర్చుకొని వివిధ ప్రాజెక్ట్ ల రూప కల్పనలో పరస్పరం సహకరి ంచుకునేలా సాంకేతికతను వినియోగించుకోవడం, ఇందుకు సంబంధించి ఎన్ ఐ టి అవరణలో కేంద్రం స్థాపన (ఏర్పాటు) కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2 కోట్ల ఆర్థిక సహాయం అందజేస్తుందని,అనంతరం సెన్సార్ ల ఏర్పాటు, ప్రైవేటు భాగస్వామ్యాన్ని (ప్రోత్సహించడం)ఆహ్వానించడం కోసం నిధులు అందజేయడం జరుగుతుందని, జీ డబ్ల్యు ఎం సి లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ (సి సి సి), ఎన్ ఐ టి ఇరువురు సమన్వయం చేసుకొని సాంకేతికత ను వినియోగించుకొని అనేక అధునాతన ప్రాజెక్ట్ లకు రూపకల్పన చేయడం, సమాచారాన్ని విశ్లేషించి అందజేయడం వంటి కార్యక్రమాలు వేగం గా నిర్వహించవచ్చునని, అందుకు ప్రణాళికలు రచించాలని కమీషనర్ సూచించారు. ఈ కార్యక్రమం లో కుడా సి పి ఓ అజిత్ రెడ్డి, ఎన్ ఐ టి ప్రొఫెసర్లు డా.శర్మ, డా.శివ కుమార్, డా.తేజస్వి, డా.శ్రీకాంత్, డా.రవిచంద్ర, ఈ ఈ భీమ్ రావు, స్మార్ట్ సిటీ పి ఎం.సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే సతీమణి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డులో ముగ్గుల పోటీలను సంతోషిమాత ఆయిల్స్, ప్రియా గోల్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ సహకారంతో బుధవారం నిర్వహించారు. కార్యక్రమ ముఖ్యఅతిథి ఎమ్మెల్యే బిఎల్ఆర్ సతీమణి మాధవి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షులు సూదిని వెంకట రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.రంగయ్య, కాసుల సత్యం, వేణుగోపాల్, కంపెని డిస్ట్రిబ్యూటర్ ఎల్.పాండురంగయ్య, కంపెనీ ఎస్ఓ నరసయ్య పాల్గొన్నారు.



# హిట్ అండ్ రన్ చట్టం రవాణా రంగానికి గొడ్డలి పెట్టు






**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హిట్ అండ్ రన్ చట్టం రవాణా రంగానికి గొడ్డలి పెట్టలంటిదని మాజి ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. బుధవారం మిర్యాలగూడ పట్టణం ఈదులగూడెం చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హిట్ అండ్ రన్ జీవోను రద్దు చేయాలని మిర్యాలగూడ రైస్ మిల్ డిసిఎం డ్రైవర్ యూనియన్ ధర్నా చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి ధర్నాలో పాల్గొని మద్దతు తెలిపారు. రోడ్లను బాగు చేయలేని పాలకులు, వాహనాలను మరమ్మతు చేయ లేని వ్యాహనాలను డ్రైవర్లు నడుపుతూ ప్రమాదాలకు గురవుతూ ఉన్నారని ఆయన అన్నారు. రవాణా రంగ కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదని ఆరోపించారు. ఎన్నో సమస్యలున్న వాటిని పరిష్కరించకుండ అర్ధం పర్ధం జిఓ జారి చేయడం అర్థ రహితమని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.మల్లేష్, రామ్మూర్తి, యూనియన్ అధ్యక్షులు నాగటి జోసెఫ్, అనంతుల రాజేష్, పుట్టల బాబు, జాగటి సైదులు, బాబా, కొరటికల్ రవి, అభినవ్ పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 14వ వార్డులో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు










**కోదాడ అక్షిత ప్రతినిధి**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈరోజుకోదాడ పట్టణంలోని 14 వ వార్డు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ఘనంగా ముగ్గుల పోటీ ఏర్పాటు చేశారుసంక్రాంతి పండుగలో మహిళలు ముగ్గులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు. పులి గండి నాగేశ్వరరావు, నల్ల నరేందర్, గుండెబోయిన రామకృష్ణ, బానోతు కోటేశ్వరరావు, గేల్లా లక్ష్మీనారాయణ, నకరికంటి దయాకర్, పున్న వెల్లి శ్రీనివాసరావు, మడతల వెంకటేశ్వర్ రెడ్డి, జి. నరేష్, టీ. నాగేశ్వరరావు, పి. రాము, వి. లక్ష్మణ్ తదితరులు

# బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయుడి సన్మాన కార్యక్రమం. ...పాల్గొన్న ఎంఈఓ

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులకు మరియు నూతనంగా బాధ్యత స్వీకరించిన ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఎంఈవొ మరియు హెచ్ఎం ఛత్రు నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏ పాఠశాలలో పనిచేసిన పాఠశాల మరియు విద్యార్థుల అభివృద్ధికి అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు. విద్యార్థులందరూ కూడా ఉపాధ్యాయులు సూచించిన మార్గంలో మంచిగా చదివి ఉపాధ్యాయులకు పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి ని, నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఛత్రు నాయక్ ని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కానుగు నగేష్. సీనియర్ ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# ఉచిత గుండె వైద్య శిబిరానికి అనూహ్యమైన స్పందన





**చేర్యాల,జనవరి 10 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల అక్షర హాస్పిటల్ లో యశోద హాస్పిటల్ సోమాజిగూడ వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత గుండె వైద్య శిబిరానికి అనూహ్యామైన స్పందన వచ్చింది. సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నూతనంగా నిర్మించిన అక్షర హాస్పిటల్ ను ఇటీవల రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ చేతుల మీదుగా ప్రారంభించగా, బుధవారం అక్షర హాస్పిటల్ లో డాక్టర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ చేర్యాల పట్టణంతోపాటు చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి,దూల్మిట్ట మండలాలకు చెందిన ప్రజలు సుమారు 200 మంది ఈ యొక్క ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు డాక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. చేర్యాల ప్రాంత ప్రజల సౌకర్యార్థం మొట్టమొదటిసారిగా అక్షర హాస్పిటల్ లో సూపర్ స్పెషాలిటీ సేవలు ప్రారంభించినట్లు తెలిపారు. కావున చేర్యాల ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరక్టర్ సంతోష్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ డైరీ సంక్రాంతి ఉత్సవాల్లలో భాగంగా డైరీలకు అవార్డులు

నంగునూరు అక్షిత న్యూస్ : కరీంనగర్ డైరీ సంక్రాంతి ఉత్సవాలను చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా కరీంనగర్ పట్టణ కేంద్రం లో నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో అధికంగా పాలు సేకరించిన పాల సెంటర్లలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామానికి 2వ అవార్డు రావడం జరిగింది ఈ అవార్డును చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా కొనాయిపల్లి సొసైటీ అధ్యక్షులు బకూరి బాలరాజు మరియు డైరెక్టర్లు గుడెపు శ్రీనివాస్ రెడ్డి,దువ్వల స్వామి,రాములు కి అందజేయడం జరిగింది, గూడెపు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొనయిపల్లి గ్రామానికి ద్వితీయ బహుమతి లభించడం చాలా సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తం చేయడం జరిగింది. అంతేకాకుండా మనకు అనేక సౌకర్యాలను కల్పించడంలో మన డైరీ చాలా వరకు ముందుగా వుంటుంది, అందుకు గానూ మనము ఇంకా పాల ఉత్పత్తి పెంచి మొదటి స్థానానికి కృషి చేస్తాం అని సంబోధించారు ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అప్పటి కుల గణన లెక్కలు.. ఇప్పటి జనాభాకు సరిపోతాయనుకుంటే ఎలా:

## జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుంద్ర కుమారస్వామి

## జనాభా గణనలో కులగణన లెక్కలు తీస్తేనే బీసీల జీవితాలలో వెలుగులు




**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

130 కోట్ల జనాభాలో...సింహ భాగం 70 కోట్ల మంది జనాభా ఉన్న బీసీలకు సామాజిక న్యాయం దొరకడం లేదని జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుంద్ర కుమారస్వామి అన్నారు. కులగణనతోనే బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందనేది అక్షర సత్యం అని అన్నారు.ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ గేటు వద్ద కులగణన, సామాజిక న్యాయం సాధన కోసం ఓబీసీ సత్యాగ్రహం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి మాట్లాడుతూ దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నా అందని ద్రాక్షలాగే ఉండిపోయింది కులగణన అనే అంశం. జనాభా గణనలో కులగణన లెక్కలు తీస్తేనే బీసీల జీవితాలలో వెలుగులు నిండుతాయి. అడవులలో జీవించే పులులు, కుక్కలు, నక్కలు, కోతులలు లెక్కలున్నాయి, కులాల వారీగ లెక్కలు లేకపోవడం చాలా దారుణమైన విషయమని దుంద్ర కుమారస్వామి అన్నారు.

కులగణన వివిధ అసమానతలను తొలగించడానికి ఉపయోగపడుతుంది: జనాభా గణనలో కులగణన లెక్కలు లేకపోవడం ద్వారా బీసీలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా నష్టపోతున్నారు.. విద్యా ఉద్యోగ తదితర రంగాలలో ప్రస్తుతం ఎస్సీలకు 15% ఎస్టీలకు 7.5 బీసీలకు 27% రిజర్వేషన్లు కల్పిస్తున్నారు.. 1931 నాటి పరిస్థితులకు అనుగుణంగా ఈ రిజర్వేషన్లు కోటాను ఇప్పటికీ పాటిస్తున్నాం. అయితే ప్రస్తుతం దేశంలో బీసీ జనాభా చాలా పెరిగిపోయింది.. 80 ఏళ్ల నాటి లెక్కల ఆధారంగా రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి.. ఇది చాలా బాధాకరము... దీని వలన ఓబీసీలు సామాజిక అన్యాయానికి గురవుతున్నారు. దేశంలో సగభాగం, రాష్ట్రంలో సగభాగం వున్న బీసీ వర్గాలకు న్యాయం దక్కడం లేదు. కులగణన వివిధ అసమానతలను తొలగించడానికి ఉపయోగపడుతుందనే విషయం ప్రభుత్వాలు గుర్తెరగాలి. ఇప్పటివరకు రిజర్వేషన్లు అందుకోలేని కులాలకు మేలు చేయవచ్చు. ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాలకు జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం లభించినప్పుడే సామాజిక న్యాయం జరుగుతుంది. పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీలు కులగణన డిమాండ్ ని బలపరచాలని కోరుతున్నామని తెలిపారు దుంద్ర కుమారస్వామి. కులగణన ప్రధాన లక్ష్యం కులాలవారీగా సామాజిక, ఆర్థిక విద్యాపరమైన గణాంకాలను అందించడమే. వివిధ కులాలు ఎదుర్కొంటున్న విశేష సౌకర్యాలు లోటు పాట్లను అర్థం చేసుకోవడానికి కుల గణన సహాయం చేస్తుంది. కుల గణన అనేది ఖచ్చితమైన డేటా, సమాచారాన్ని అందించడానికి, అసమానతలను తగ్గించడానికి, పేదరికం నిర్మూలించడానికి దోహదం చేస్తుందని దుంద్ర కుమారస్వామి అన్నారు.

ఈ కార్యక్రమానికి మద్దతుగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు కుమారస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, న్యాయవాద సంఘాలు, విద్యార్థి ఫెడరేషన్స్, ఇంటలెక్చువల్ ఫెడరేషన్, ఆలిండియా ఓబీసీ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్, కొండలు, సాయి కిరణ్, ముక్తేశ్వర్ మల్లేష్ ,మురళి యాదవ్, లక్కీ ప్రవీణ్ శివ యాదవ్ పాల్గొన్నారు.

# పూలే వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురుకుల మెటీరియల్ పంపిణి



**అదిలాబాద్ అక్షిత బ్యూరో:-**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని సోనాల గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు ఎస్టీ ఎస్సీ బీసీ మైనారిటీ గురుకుల పరీక్షలకు ప్రిపేర్ అయ్యే 4 వ తరగతి విద్యార్థులకు పూలే వెల్ఫేర్ సొసైటీ ద్వారా మెటీరియల్ ని అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పూలే వెల్ఫేర్ సొసైటీ చేర్మెన్ గాజుల పోతన్న మాట్లాడుతూ నాడు పూలే దంపతులు చదువు కోసం అహర్నిశలు కష్టపడి ఎంతోమందికి విద్యను అందించారని వారి స్ఫూర్తితో విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు ఇట్టి కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, మరియు సిబ్బంది ప్రధాన కార్యదర్శి రమేష్ బత్తుల, ఉప అధ్యక్షులు తుమ్మ శ్రీధర్, గౌరవ అధ్యక్షులు సాయి కృష్ణ, కార్యదర్శులు అమృత్ రావు పాటిల్, మరొక కార్యదర్శి కొల్లూరి అనిల్, సలహాదారులు కసిరి పోతన్న, బా శెట్టి రమేష్, విజయ్ భాస్కర్ రెడ్డి ,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భగత్ ప్రవీణ్,ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దినేష్, ముఖ్య సభ్యులు సోన్న హరీష్, ఏఈఓ ప్రవీణ్, చెట్ల పెల్లి అనిల్, రాజశేఖర్, ప్రశాంత్, ప్రకాష్,ప్రణీత పాల్గొన్నారు.

# అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాల్ లో అగ్రంపహాడ్ సమ్మక్క, సారలమ్మ జాతర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అగ్రంపహాడ్ జాతరకు వచ్చే ఏ ఒక్క భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతయుతంగా పనిచేయాలన్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి మోడల్ గా జాతర ఉండాలన్నారు. భక్తులు ఇలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జాతర కు లక్షలాది మంది భక్తులు దర్శనం కోసం వస్తారు కనుక అందుకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతర సమయంలో పారిశుద్ధ్య నిర్వహణ, భక్తులకు తాగునీరు, స్నానాల కోసం నీటి సౌకర్యం, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనాల పార్కింగ్, తదితర ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. జాతరకు మహిళలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది కనుక అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని, మహిళా పోలీసు సిబ్బంది ఎక్కువ గా విధులు నిర్వర్తించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తగినన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ బస్సుల సౌకర్యాన్ని పెంచాలన్నారు. జాతరలో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం చేపట్టాలని, చెత్తాచెదారం త్వరితగతిన ట్రాక్టర్ల ద్వారా తరలించే విధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతరలో ప్లాస్టిక్ వినియోగించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, ప్లేట్లు,ప్లాస్టిక్ సంబంధించిన ఇతరత్రాలను దుకాణదారులు అమ్మకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జాతరకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ అగ్రంపహాడ్ జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. వచ్చే నెల 18వ తేదీ నాటికి అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. నిర్ణీత సమయానికి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతరకు మహిళలు ఎక్కువ వచ్చే అవకాశం ఉంది కనుక అందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. జాతరలో ప్లాస్టిక్ వాడకాన్ని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లను త్వరలో తగుతున్న పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీ, డీసీపీ రవీందర్, పరకాల ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ కిషోర్ కుమార్, దేవాదాయ, ఆర్టీసీ, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్, అగ్నిమాపక, ఆర్ అండ్ బి, రెవెన్యూ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




# కూతురు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ..



**అదిలాబాద్ జిల్లా అక్షిత బ్యూరో:-**

మర్లపల్లీ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ తన కూతురు జన్మదిన సందర్భంగా వృద ఖర్చు పెట్టకుండా ఏదో ఒక రకమైన సేవ చేయాలి అని మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయం లో సంప్రదించగ మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ అధ్వర్యంలో లో రాజేశ్వర్ తన కూతురు జన్మదిన వేడుకలు బోథ్ పట్టణం లోని హరిజన వడ లో గల ప్రాథమిక పాఠశల మరియు సాయి నగర్ లోని ప్రాథమిక పాఠశాల లో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు మరియు పాటశాల విద్యార్థులకు సరిపడే నోట్ బుక్స్,పలకలు,పెన న్నులు అన్ని రకాల వస్తువులు అందజేశారు ఇలా కుతుతు పుట్టిన రోజు నాడు సేవ కార్యక్రమాలు



చేయడం అనందం ఉన్నది అని రాజేశ్వర్ తెలిపారు ఈ కార్యక్రమం లో అయ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు,మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్, పట్నా పుర్ సర్పంచ్ సుగుణ,బార్ అసోసియషన్ ప్రధాన కార్యదర్శి పంద్ర0 శంకర్, రఘు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

-దోపిడి విధానాలకు బీజేపీ అనుకూలం

-కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి.

-పోడు భూములన్నింటికీ పట్టాలు అందించాలి.

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్ వేస్లీ

**అదిలాబాద్ అక్షిత బ్యూరో:-**

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్ వేస్లీ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోవడంతో పాటు నియంతృత్వ ధోరణి అవలంభించడంతో ఎన్నికల్లో ఓడిపోయిందని తెలిపారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలైన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో బుధవారం నిర్వహించిన పార్టీ ప్లీనం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దోపిడి విధానాలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్మికులు, కర్షకుల హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. దేశంలో కొద్ది మంది దగ్గరే సంపద పోగు కావడంతో నిరుద్యోగం, దారిద్ర్యం పెరుగుతోందని, పేదరికం పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై దాడులు జరుగుతున్నాయని ఏడాదికి వెయ్యి మంది హత్యకు గురవుతున్నారని పేర్కొన్నారు. దేశంలో అనేక దారుణాలు కొనసాగుతున్నాయని చెప్పారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసినట్లు పేర్కొన్నారు. గత సర్కారు 13లక్షల ఎకరాల పోడు భూములకు గాను కేవలం 3లక్షల ఎకరాలకు పట్టాలు పంపిణీ చేసిందని గుర్తుచేశారు. మిగిలిన వాటికి పట్టాలు అందించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయడంతో పాటు ఉద్యోగాలు భర్తీ చేయాలని, రాష్ట్రంలో 30లక్షల కుటుంబాలకు ఇండ్లు లేవని గుర్తించామని, సీపీఎం ఆధ్వర్యంలోనే లక్ష కుటుంబాలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నాయని ఇలాంటి వారందరికీ ఇంటి పట్టాలు అందించడంతో పాటు ఇంటి నిర్మాణం చేపట్టాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరించిందని తాజాగా ఏర్పడిన ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. అనంతరం పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు.అనంతరం సీసీఐ పరిశ్రమను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా ఇన్చార్జి బండారు రవికుమార్, జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, పార్టీ కార్యదర్శివర్గ సభ్యుడు లంకా రాఘవులు, సీనియర్ నాయకుడు బండి దత్తాత్రి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్, పూసం సచిన్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, మంజుల, సురేందర్, నాయకులు శకుంతల, పాల్గొన్నారు.

# ఐలోని మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్

**వరంగల్, అక్షిత బ్యూరో :**

ఐనవోలు మల్లికార్జున స్వామి జాతర కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కుడా వైస్ చైర్మన్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు.హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని ఐనవోలు మల్లికార్జునస్వామి జాతర, ఉత్సవాలు ఈ నెల 13వ తేదీ నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఉత్సవాల ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పరిశీలించారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి జాతరకు వచ్చే భక్తుల కు దర్శనం కోసం క్యూ లైన్ల ఏర్పాటు, టిక్కెట్ కౌంటర్లు, తాగునీరు, టాయిలెట్లు, వాహనాల పార్కింగ్, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్, చెరువు, కుంటల వద్ద కల్పించాల్సిన ఏర్పాట్లు, పోలీస్ బందోబస్త్, వైద్య సదుపాయాల కల్పన, మీడియా సెంటర్, సీసీ కెమెరాల ఏర్పాటు, సులభ్ కాంప్లెక్స్, కంట్రోల్ రూమ్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్ల వివరాలను ఆలయ కార్యనిర్వహణాధికారి నాగేశ్వర్ రావు, ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా శాఖల అధికారులను వారికి అప్పగించిన ఏర్పాట్లను ఎంతవరకు వచ్చాయనే వివరాలను అడిగారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా, హనుమకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ ఐనవోలు మల్లికార్జునస్వామి ఉత్సవాల సందర్భంగా దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం అన్ని సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల కోసం క్యూలైన్లు సిద్ధం చేయాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో భక్తులు దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. భక్తులకు 24 గంటల పాటు వైద్య సదుపాయాల అందే విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. సమీప ప్రైవేట్ ఆస్పత్రుల సహకారం తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. అత్యవసర వైద్య సేవల కోసం అంబులెన్స్లను కూడా సిద్ధంగా ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. భక్తులకు వినిపించేలా అనౌన్స్మెంట్ ఉండాలన్నారు. జాతరకు వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేసేందుకు అనుకూలమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. మహిళా పోలీస్ సిబ్బంది ఉండే విధంగా చూడాలన్నారు. సమీప చెరువులు, కుంటల వద్ద ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మీడియా సెంటర్ కోసం ఏర్పాట్లు చేయాలన్నారు. కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ కుమార్, డీఈ సంజయ్ కుమార్, కుడా పిఓ అజిత్ రెడ్డి, ఐనవోలు తహాశీల్దార్ విక్రమ్ కుమార్, ఎస్సై అనిల్ కుమార్, ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీఓ రఘుపతి రెడ్డి, స్థానిక సర్పంచ్ కుమారస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ రాముని జీవితం ప్రపంచ మానవాళికి ఆదర్శం

- మాజీ ఎంపిటిసి కన్నెకంటి వెంకటేశ్వరాచారి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

శ్రీరాముని జీవితం ప్రపంచ మానవాళికి ఆదర్శమని సింగిల్విండో డైరెక్టర్,మాజీ ఎంపిటిసి కన్నెకంటి వెంకటేశ్వరాచారి అన్నారు. బుధవారం రామన్నపేట పట్టణకేంద్రంలోని కుర్మవాడ,వడ్డెరివాడ, బంటువాడలలో అయోధ్య శ్రీరామునికి చెందిన అక్షింతలను వితరణ చేశారు. మహిళలు మంగలహారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గొరిగె నర్సింహ్మ, గొలుసుల




ప్రసాద్, సిందం లింగయ్య, మోటే రమేశ్, చంద్రగిరి వెంకటేష్, ఈతపుల రాజు, భూపతి నరసింహ, బంద లింగస్వామి, మిర్యాల మల్లేశం, మోటే నరేష్, మల్లేష్, గొరిగె శంకరయ్య, మొగులయ్య, మోటే నరసింహ, గొరిగె ప్రసాద్, బెడుద శేఖర్, లింగస్వామి, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డ్రగ్స్ నియంత్రణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో మత్తుపదార్థాల నియంత్రణకు అవగాహన కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన నిఘాను ఉంచాలన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు పోలీస్, టీఎస్ న్యాబ్, ఎక్సైజ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మత్తు పదార్థాలు అమ్మకాలపై నిఘాను పెంచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో మత్తుపదార్థాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల అధికారులు చర్చించారు. ఈ సమావేశంలో వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ఎం.ఎ.బారి, డీఈవో అబ్దుల్ హై, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, టీఎస్ న్యాబ్, రెవెన్యూ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అశ్విన్ రెడ్డిని పరామర్శించిన నాయకులు

**అదిలాబాద్ అక్షిత బ్యూరో:-**

ప్రముఖ వ్యాపారవేత ఏలేటి అశ్విన్ రెడ్డి నానమ్మ స్వర్గస్తులైనరు విషయం తెల్సుకున్న నాయకులు ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించారు, పరామర్శించిన వారిలో ఇచ్చోడ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు మహీముద్ ఖాన్ , ఇచ్చోడ మండలం కాంగ్రెస్ అద్యక్షుడు నారాయణ రెడ్డి,సిరికొండ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్,బోథ్ ఎంపిటిసి మహేందర్, బోథ్ నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ముస్తాఫ, సీనియర్ నాయకులు మహెబూబ్ పరామర్శించారు.



# జీవిత బీమా సంస్థ ఉద్యోగుల ఒక గంట సమ్మె

### జీవిత భీమా ఉద్యోగుల జాయింట్ ఫ్రంట్ కన్వీనర్ కోవ దౌలత్ రావు మొకాశి

**అదిలాబాద్ అక్షిత బ్యూరో:-**

జీవిత బీమా సంస్థ ఆదిలాబాద్ శాఖ కార్యాలయం ఆవరణలో అధికారులు ఉద్యోగులు ఎల్ ఐ.సి. జాయింట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో తమ యొక్క డిమాండ్లను సత్వరమే పరిష్కరించా లని కోరుతూ ఒక గంట (12.30 నుండి 1.30 వరకు) సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ ఫ్రంట్ ఆదిలాబాద్ శాఖ ఉద్యోగుల కన్వీనర్ దౌలత్ రావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయములో యాజమాన్యం చూపిస్తున్న మొండి వైఖరిని ఆయన తప్పుబట్టారు. వెంటనే వేతన సవరణ చర్చలు ప్రారంభించాలని, నూతన పెన్షన్ పథకం అమలు అవుతున్న ఉద్యోగులకు యాజమాన్యం చెల్లించే కాంట్రిబ్యూషన్ 10 నుండి 14 శాతానికి పెంచాలని అన్ని క్యాడర్లలో నియా మకాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో అధికారుల సంఘం నాయకులు క్రిష్ణ, శ్యాంరావు, సీని యర్ బ్రాంచ్ మేనేజర్ ఎ.వి. ఎస్. సుధాకర్, వికాశాధికారుల సంఘం నాయకులు భాస్కర్, నవీన్ కుమార్, రవి కిరణ్, రామ కృష్ణ, సుమన్, ఉద్యోగ సంఘాల నాయకులు గణేష్ నసీరుద్దీన్, చంద్ర శేఖర్, నీలానంద్, జగదీశ్వర్ సుమంత్, శ్రీనాథ్, సాయి క్రిష్ణ, ఫహీం సిద్దిక్, శ్రీరాం, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్బంధాన్ని ఆపాలి

### -అంగన్వాడీలతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**ఆదిలాబాద్ అక్షిత బ్యూరో:-**

బుధవారం రోజు ఆంధ్రప్రదేశ్ లో సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు మద్దతుగా తెలంగాణా అంగన్వాడీ టీచర్స్%ఽ%హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆదిలాబాద్ జిల్లా కమిటీగా సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ప్లకార్డుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన డిమాండ్ల ను ఆ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి, అలాగే అంగన్వాడీ లపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెచ్చిన ఎస్మా నిర్బంధాన్ని ఈ ప్రభుత్వం విరమించుకోవాలి. అలాగే అంగన్వాడీలతో చర్చలు జరిపి సమ్మె విరమించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమంలో అంగన్వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు కే.సునీత , సిఐటియు కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, ఉపాధ్యక్షుడు లింగాల చిన్నన్న, అంగన్వాడీ ఉపాధ్యక్షురాలు పార్వతి, అంగన్వాడి నాయకులు, సుభద్ర, గంగమ్మ, రేణుక, కౌసల్య, పార్వతి, కళ్యాణి, ప్రేమల , శ్యామల, రత్న, మొదలగు నాయకులు, పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలకు పూర్తి బాధ్యతలు....

### త్వరలోనే అధికారిక ప్రకటన...
### ప్రభుత్వపరంగా ప్రోటోకాల్ ఇచ్చే విధంగా ఇందిరమ్మ కోఆర్డినేటర్...
### జిల్లా మంత్రుల సారథ్యంలో నియోజకవర్గ ఇన్చార్జిలకు అభివృద్ధి బాధ్యతలు..

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన నియోజకవర్గంలో 55 మంది కి నియోజకవర్గ అభివృద్ధి ఇన్చార్జిగా పూర్తిస్థాయిలో బాధ్యతలను అప్పగించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగానే మంగళవారం రాత్రి మేడ్చల్ జిల్లా కు చెందిన పలు నియోజకవర్గాల ఇన్చార్జిలతో ముఖ్య సమావేశం నిర్వహించారు. వారికి పూర్తిస్థాయిలో బాధ్యతలను అప్పగిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి సూచించారు. కుకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కు పూర్తి బాధ్యతలు అభివృద్ధి పై అప్పగించారు. అంతేకాకుండా నియోజకవర్గానికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నారని కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా బండి రమేష్ వివరించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ విజయానికి కృషి చేయనున్నట్లు వివరించారు. త్వరలోనే ఇందిరమ్మ కమిటీలుగా ఏర్పాటు కానున్నాయని ఈ కమిటీల్లో నియోజకవర్గ ఇన్చార్జి కోఆర్డినేటర్ గా ఉంటూ ప్రభుత్వపరంగా అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీలు బాధ్యత లుగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా మంత్రుల సారథ్యంలో పనిచేయనున్నామని బండి రమేష్ వివరించారు.

# కార్మికుల పిల్లలకు ఉచిత కెరీర్ గైడెన్స్ శిక్షణ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ ప్రభుత్వం స్వయం ఉపాధికి నైపుణ్యాభివృద్ధికి వివిధ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. సెట్విన్ మరియు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ సంయుక్తంగా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. 46 కోర్సుల్లో యాప్ ద్వారా ఉచిత ఆన్లైన్ శిక్షణ మరియు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తుంది. ఉచిత ఆన్లైన్ శిక్షణకు సెట్విన్ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ వారితో కలిసి యస్.ఆర్ అండ్ బిజీఎన్ ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఖమ్మం నందు ఖమ్మం జిల్లా లో నమోదై ఉన్నా కార్మికుల పిల్లలకు ఉచిత కెరీర్ గైడెన్స్ మరియు రెజ్యూమ్ ప్రిపరేషన్ వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లాడిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రమేష్ బాబు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ సి వెంగమ్మ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పీవికే శాస్త్రీ మాట్లాడుతూ విద్యార్థుల భవిషత్ గురించి మాట్లాడారు.కాలేజ్ ప్రిన్సిపాల్ ఎండి. జాకీర్ఉల్లా పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో సంస్థ ఉచితంగా ఇచ్చే విద్యా కోర్సులను




వినియోగించుకొని మంచి భవిష్యత్తు పొందాలని విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమములో కోఆర్డినేటర్ యు నాగేశ్వరావు ప్రాజెక్టు లీడ్స్ సాదిక్ జి సూరిబాబు పాల్గొని మొత్తము 190 మంది విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

# కరీంనగర్ డైరీ సంక్రాంతి ఉత్సవాలలో కొనయపల్లి గ్రామానికి ద్వితీయ అవార్డు.

**నంగునూరు అక్షిత ప్రతినిధి.**

కరీంనగర్ డైరీ సంక్రాంతి ఉత్సవాలను చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా కరీంనగర్ పట్టణ కేంద్రం లో నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో అధికంగా పాలు సేకరించిన పాల సెంటర్లలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామానికి 2వ అవార్డు రావడం జరిగింది ఈ అవార్డును చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా కొనాయిపల్లి సొసైటీ అధ్యక్షులు బకూరి బాలరాజు మరియు డైరెక్టర్లు గుడెపు శ్రీనివాస్ రెడ్డి,దువ్వల స్వామి,రాములు కి అందజేయడం జరిగింది, గూడెపు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొనయిపల్లి గ్రామానికి ద్వితీయ బహుమతి లభించడం చాలా సంతోషకరంగా ఉందని హర్షం



వ్యక్తం చేయడం జరిగింది. అంతేకాకుండా మనకు అనేక సౌకర్యాలను కల్పించడంలో మన డైరీ చాలా వరకు ముందుగా వుంటుంది, అందుకు గాను మనము ఇంకా పాల ఉత్పత్తి పెంచి మొదటి స్థానానికి కృషి చేస్తాం అని సంబోధించారు ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఖమ్మం ఖానాపురంనకు చెందిన యాదవ కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం అందించారు4 వేల విలువైన నిత్యవసర వస్తువులు రెండు నెలలకు ఆటో ఫీజు నిమిత్తం 8500 రూపాయలు చెల్లించి వారిని ఆర్థికంగా ఆదుకోవడం జరిగినదని సఖిజాతీయ మహిళా మండలి ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలిపారు.సఖి జాతీయ మహిళా మండలి నిరుపేద కుటుంబాలను ఆదుకుంటుందని కష్టం లో ఉన్న ప్రతి మహిళకు చేయూతనిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ కోఆర్డినేటర్ మంచి కంటి నాగమణి నేషనల్ ట్రెజరర్ రాయల సంధ్య నేషనల్ కో కన్వీనర్ కనగంటి నాగమణి నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కళ్యాణపు సునీత నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కోయ శ్రీలత నేషనల్ జాయింట్ సెక్రటరీ అనికా గౌరీ స్టేట్ కోఆర్డినేటర్ షేక్ షకీనా బేగం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ప్రేమలత అనగంటి లక్ష్మి శ్రీదేవి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ మై ఇందిరా నాగమణి ఆర్. ఉమా మహేశ్వర మాధవి పాల్గొన్నారు.

